Published from Tirupathi

PRGI NO:APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

తిరుపతి | సంపుటి:01 | సంచిక:21 | గురువారం | సెప్టెంబరు 25, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Tirupathi | Vol.No.01 | Issue No.21 | Thursday | 25 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru , Tirupathi Circulated at AndhraPradesh & Telangana

## డిఎస్సీ వేడుకకు ఎమ్మెల్యేలంతా హాజరుకావాలి

**శాసనసభ్యులకు మంత్రి నారా లోకేష్ ఆహ్వానం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మెగా డిఎస్సీ ఫైలుపైనే తొలి సంతకం చేశారు, దీనిద్వారా సుమారు 16వేలమందికి టీచర్ ఉద్యోగాలు రాబోతున్నాయని మంత్రి నారా లోకేష్ చెప్పారు. గత అయిదేళ్లలో ఒక్క డిఎస్సీ ఏర్పాటుచేయలేదు. నోటిఫికేషన్ దగ్గర నుంచి ఎగ్జామ్స్, సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ వరకు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాం. రేపు కొత్త ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతులమీదుగా నియామక ఉత్తర్వులు అందించబోతున్నాం. ఇది కూటమి ప్రభుత్వానికి గర్వకారణం. ఎమ్మెల్యేలంతా హాజరై జయప్రదం చేయాల్సింది కోరుతున్నాం. ప్రతిపక్ష సభ్యులకు కూడా జిఎడి ద్వారా ఆహ్వానం పంపించాం. ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా వారిని కూడా కోరుతున్నామని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.



# అమ్మవారి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో సాగాలి

## కుటుంబసమేతంగా దుర్గమ్మను దర్శించుకున్న ఉపరాష్ట్రపతి

**అమ్మవారిని దర్శించుకోవడం దివ్యమైన అనుభూతి**
**దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విజయవాడ ఒకటి**
**భారత ఉపరాష్ట్రపతి శ్రీ సిపి రాధాకృష్ణన్**

ప్రజాభూమి ప్రతినిధి,ఇంద్రకీలాద్రి:

దసరా శరన్నవరాత్రులలో మూడవ రోజు అయిన బుధవారం అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఉపరా ష్ట్రపతికి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, విఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర, దుర్గగుడి ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి క్యూలైన్లలోని భక్తులకు అభివాదం చేస్తూ మహా మండపానికి చేరుకున్నారు. అక్కడ ఉపరాష్ట్రపతి దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

మిగతా 2లో



## అన్నపూర్ణా దేవిగా దుర్గమ్మ

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి:

దసరా ఉత్సవాల్లో భాగంగా మూడో రోజున కనకదుర్మ అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవిగా దర్శనమిస్తున్నారు. ఉదయం 4 గంటల నుంచే అమ్మవారి దర్శనాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బాలా త్రిపుర సుందరీదేవి, రెండో రోజు గాయత్రి అమ్మవారి అలంకారంలో కనిపించిన దుర్గమ్మ..మూడో రోజైన సెప్టెంబర్ 24 బుధవారం అన్నపూర్ణాదేవిగా భక్తులను అనుగ్రహిస్తోంది.

మిగతా 2లో

## చేనేతలకు ప్రోత్సహాంపై ఎమ్మెల్యేలతో వర్కింగ్ గ్రూప్

**అవినీతిని అరికట్టడం ద్వారా రూ.200కోట్లు ఆదాచేశాం**
**శాసనసభ్యులంతా వీవర్స్ శాలను అధ్యయనం చేయండి**
**అసెంబ్లీలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



చేనేత సొసైటీలకు కొంతశాతం యూనిఫాం తయారీ ఆర్డర్ ఇచ్చే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు శాసనసభ్యులతో వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. 5వరోజు అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా నగరి ఎమ్మెల్యే గాలి భానుప్ర కాష్ అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... గతంలో ఆప్కోకు ఆర్డర్ ఇస్తే సొసైటీలు సకాలంలో యూనిఫాం సరఫరా చేయలేకపోయారు. చేనేతలను ప్రోత్సహించే అంశంపై గతంలో కూడా పలుమార్లు చర్చలు జరిగాయి. అయితే ఇందుకోసం స్ట్రక్చరల్ చేంజ్ రావాలి. ప్రభుత్వ టెండరులో సొసైటీలు ఎలా పోటీపడాలనే విషయాన్ని పరిశీలించాల్సి ఉంది. దాదాపు 50 నియోజకవర్గాల్లో చేనేతలు ఉన్నారు. యూనిఫామ్ విషయంలో మార్కెట్ ధరల పోటీని ఎలా ఎదుర్కోవాలనే విషయమై సభ్యులందరం కూర్చుని మాట్లాడాలి. ఇందుకోసం నలుగురైదురు సభ్యులతో వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేస్తాం. చేనేత వృత్తిని అందరం కలసికట్టుగా కాపాడాలి, అదే సమయంలో సరైన విధంగా సరఫరా జరిగేలా కూడా చూడాలి. అందరం కలసి చర్చిస్తే శాశ్వతమైన పరిష్కారం లభిస్తుంది. కమిట్ మెంట్ తో చేనేతలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైన బాధ్యత ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ గారు స్వదేశీ గురించి చెప్పారు. ఇందులో చేనేత కీలకమైన పాత్ర పోషిస్తుందని మంత్రి చెప్పారు.2019-24 నడుమ స్కూలు విద్యార్థులకు యూనిఫాం కొనుగోలులో అవకతవకలు జరిగినట్లు కొన్ని ఫిర్యాదులు అందాయి.

మిగతా 2లో

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

**ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం**



ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికిగాను ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, నాయకులతో కమిటీ ఏర్పాటు చేస్తామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. బుధవారం పవన్ మాట్లాడుతూ ... అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామన్నారు. మత్స్యకార కుటుంబాల కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ... నేరుగా అక్కడికి రాలేకపోతున్నానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ప్రతి సమస్యను పరిగణన లోకి తీసుకొని పరిష్కారం అన్వేషించాలని ఆదేశించానని పవన్ తెలిపారు.

2



2

## బీసీ రిజర్వేషన్లపై పిటిషన్లను కొట్టేసిన హైకోర్టు

బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభు త్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలవగా... బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది.

## దేశంలో భారీగా మెడికల్ సీట్ల పెంపు.. కేంద్ర క్యాబినెట్ నిర్ణయం



న్యూఢిల్లీ: దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్ల లో భారీ పెంపునకు బుధవారం కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్(CSS) విస్తరణకు ఆమోదం తెలిపింది కేంద్ర కేబినెట్. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది

మిగతా 2లో




**వైఎస్ఆర్‌సీపీ డిజిటల్ బుక్ ను జగన్ ప్రారంభించారు. వేధింపులకు గురవుతున్న కార్యకర్తలు అందరూ తమ పేర్లను అందులో నమోదు చేసుకోవచ్చు**

# శభాష్ కలెక్టర్ గారు.. నిరంతరం భక్తుల్లోనే..

**భక్తులతో మమేకమవుతూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటూ..**
**సమస్య ఏదైనా ఉంటే అక్కడికక్కడే సరిదిద్దుతూ..**
**భక్తుల మన్ననలు పొందుతున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ**






ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి:

దసరా మహోత్సవాలకు చేసిన ఏర్పాట్లు బాగున్నాయా.. మీకు ఏమైనా ఇబ్బంది ఉందా.. ఇలా భక్తులతో మాట్లాడుతూ.. ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇచ్చి సరిదిద్దుతూ ముందుకు సాగుతున్నారు.. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ..అప్పుడు ఇప్పుడు అని కాదు. ఆ ప్రాంతం ఈ ప్రాంతం అని కాదు.. ప్రతిచోటకు చురు గ్గా కదులుతూ క్యూ లైన్ లలో సైతం భక్తులతో కలసి అడుగులు వేస్తూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. సమస్యలు ఏవైనా అక్కడికి అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిఒక్కరికి సంతృప్తికరంగా అమ్మను దర్శించుకునేలా దిశా నిర్దేశం చేస్తున్నారు. 11 రోజులపాటు కొనసాగే శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అక్కడికక్కడే...అప్పటికప్పుడే...శాశ్వత పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్య లను భక్తులు ప్రశంసిస్తున్నారు.

మిగతా 2లో



అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివస్తున్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికి అమ్మ దర్శనం ఆధ్యాత్మిక వాతావరణంలో సంతృప్తికరంగా జరిగేలా చేసిన ఏర్పాట్లు విజయమంతమవుతున్నాయి. అమృతతుల్యమైన అన్నప్రసాదాన్ని అందించడంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అన్న ప్రసాదం తయారీ, అందజేయడంపై తనిఖీలు నిర్వహిస్తున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు.

# టీడీపీది రెడ్ బుక్ అయితే వైసీపీది డిజిటల్ బుక్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

అన్యాయాలు, రాజకీయ హింసకు గురైన బాధితులకు అండగా నిలబడటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ప్రారంభించారు. ఆన్‌లైన్ పోర్టల్ (https://digital-book.weysrcp.com/auth/phone) ద్వారా కార్యకర్తలు, నాయ కులు తమ ఎదుర్కొన్న అన్యాయా లను నేరుగా డాక్యుమెంట్ చేసుకోవచ్చు. అలాగే 040-49171718 టోల్ ఫ్రీ IVRS కాల్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. "ప్రతి అన్యాయాన్ని శాశ్వత డిజిటల్ డైరీలో నమోదు చేసి, భవిష్యత్తులో SIT దర్యాప్తుకు ఆధారంగా ఉపయోగపడేలా చేస్తాం" అని జగన్ ప్రకటించారు. ఈ పోర్టల్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే పరిమితం కాకుండా, రాజకీయ బాధితులకు కూడా సహాయం అందించేలా రూపొందిచామని చెప్పారు. .అమరావతిలో నిర్వహించిన పార్టీ నేతల సమావేశంలో వైయస్ఆ ర్సీపీ డిజిటల్ బుక్ అధికారిక వెబ్‌సైట్‌పై ఈ పోర్టల్‌ను ప్రారంభించారు. "మా కార్యకర్తలు ఎదుర్కొన్న అన్యాయాలు మరచిపోకూడదు. ప్రతి సంఘటనను డిజిటల్‌గా భద్రపరిచి, న్యాయం కోసం పోరాడతాం" అని జగన్ చెప్పారు. అన్యాయాలను డాక్యుమెంట్ చేయడానికి ఈ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకోవాలని జగన్ సూచించారు. భవిష్యత్తులో పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు, ఈ డేటాను ఆధారంగా స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ దర్యాప్తు చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

**వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి హామీ**

పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై కార్యకర్తలు చేస్తున్న పోరాటం అద్భుతం.. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.

2

# సంపాదకీయం

## దశాబ్దకాలంలో లక్ష పెరిగిన బంగారం ధర



బంగారం అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి.. ప్రతి ఒక్కరికి ఇష్టమే.. ముఖ్యంగా ఆడవాళ్ళకి బంగారం అంటే ఒక ఎమోషన్ లాంటిది..బంగారం లేకపోతే ఆడవాళ్లు అసలు బయటకు కూడా వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. చాలామంది ఒంటినిండా బంగారు నగలు వేసుకొని వెళ్లడానికే ఇష్టపడతారు. బంగారం లేకపోతే ఎంత చీప్ గా చూస్తారో చెప్పనక్కర్లేదు.అందుకే ఆడవాళ్లు అప్పు చేసైనా సరే ఒంటినిండా బంగారం వేసుకోవాలని చూస్తూ ఉంటారు. అయితే బంగారం మీద ఇష్టం ఉండడం మంచిదే.కానీ బంగారం ధరలు చూస్తూ ఉంటే మాత్రం సామాన్య, మధ్య తరగతి ప్రజలకు గుండె ఆగినంత పని అవుతుంది. రోజు రోజుకి ఆకాశాన్ని అంటుతున్న బంగారం ధరలు చూస్తే సామాన్య మానవుడు భవిష్యత్తులో బంగారం అంటే అలా ఉండేది అని మాట్లాడుకోవాల్సి వస్తుందేమో అనేంతలా పరిస్థితి తయారయింది.ఎందుకంటే బంగారం ధర పెరగడం తప్ప తగ్గడం అన్నది లేదు. పెరిగితే వేలల్లో పెరుగుతుంది.. తగ్గితే 100 లలో తగ్గుతుంది. దాంతో బంగారం కొనే వారికి రోజురోజుకు పెరిగే ధరలు షాకిస్తున్నాయి.గత పది ఏళ్ల నుండి బంగారం ధర ఏకంగా లక్ష వరకు పెరిగింది. ఇక చివరి 9 నెలల్లో చూసుకుంటే ఏకంగా బంగారం ధర 44 వేలకు ఎగబాకింది.. ఎందుకంటే గతేడాది చివర్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం 72,000 ఉండేది.కానీ ఇప్పుడు అదే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం విలువ ఏకంగా లక్షా 16 వేలకు చేరింది.ఈ లెక్కన చూసుకుంటే గత తొమ్మిది నెలల్లోనే బంగారం ధర 44 వేలకు ఎగబాకింది. అంటే బంగారం ధర ఎంత వేగంగా పెరుగుతుందో అర్థం చేసుకోవచ్చు.ఈ పెరుగుతున్న బంగారం ధరలను దృష్టిలో పెట్టుకొని చాలామంది ఇన్వెస్టర్లు బంగారాన్ని సురక్షిత పెట్టుబడిగా భావిస్తున్నారు. ఎందుకంటే డబ్బులను బంగారం మీద ఇన్వెస్ట్ చేస్తే దాని ధర రోజు రోజుకి పెరగడం వల్ల బంగారం మీద పెట్టుబడి పెట్టడానికి ఎక్కువమంది మొగ్గు చూపుతున్నారు. ఇక ఒకప్పుడు అంటే 1970లో 10 గ్రాముల బంగారం ధర 184 రూపాయలు ఉండేది. ఆ తర్వాత 1975 వ సంవత్సరంలో 540 వరకు ధర పెరిగింది.ఆ తర్వాత 2005లో ఏకంగా 7000 కు చేరింది.ఇక 2015 సంవత్సరానికి వచ్చేవరకు 26,343 రూపాయలకు ఎగబాకింది. ఇక 2020లో 50 వేలకు పాకిన బంగారం ధర కరోనా కారణంగా 36 వేలకు దిగొచ్చింది.ఆ తర్వాత మళ్లీ ధరలు పెరుగుతూనే ఉంది..ప్రస్తుతం బంగారం ధర లక్షా 16 వేలకు చేరుకుంది అంటే గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది 10 గ్రాముల బంగారానికి 44,000 పెరిగింది.

అలాగే ఈ 10 సంవత్సరాలలో బంగారం ధర దాదాపు లక్షకు చేరువైంది. అలాగే 2030 నాటికి బంగారం ధర ఏకంగా 1,50,000 నుండి రెండు లక్షల వరకు పెరిగే ఛాన్స్ కూడా ఉంది అని కొంతమంది విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన చూసుకుంటే ఇంట్లో ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు బంగారం కొనాలి అంటే ఆస్తులు అమ్మేయాల్సిందే అనే వార్తలు వినిపిస్తున్నాయి.

# ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఉప్పాడ ప్రాంత మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు చేపట్టారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులతో కమిటీ వేశారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యల్ని గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ బుధవారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఫార్మాస్యూటికల్ పరిశ్రమల ప్రభావంతో తమ జీవనోపాధి మీద ప్రతికూల ప్రభావం గురించి ఉప్పాడ ప్రాంత మత్స్యకారుల ఆందోళనలు, వారి సమస్యలు నా (పవన్ కళ్యాణ్) దృష్టిలో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితుల ప్రభావంతో మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తు తం నేను శాసనసభ సమావేశాలు కార ణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్య కా రులతో నేరుగా చర్చించలేకపోతున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో నిరంతరం చర్చి స్తున్నాను. మత్స్యకారులు ప్రస్తావిస్తున్న ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని కమిటీని ఆదేశించాను.

**మత్స్యకారుల సమస్య పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటు**

కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్ తో ఒక కమిటీని ఏర్పాటు చేస్తాం. ఇందులో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నేతలకు స్థానం ఇవ్వాలని నిర్ణయించాం. సమస్యల పరిష్కారంతోపాటు ఉప్పాడ మత్స్యకారు జీవనోపాధుల మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ ఫోకస్ చేయనుంది. మత్స్యకారులకు నష్ట పరిహారం మదింపు గురించి ఈ కమిటీ చర్చిస్తుంది. ఈ కమిటీ మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయాల్సిన సిఫారసులతో కూడిన నివేదికను సమర్పిస్తుంది. ఆ నివేదిక ఆధారంగా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను ఇదివరకే గుర్తించడమైనది. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపుపై అధికారులతో చర్చించాను. ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బ తిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించా. తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించాను. అలాగే మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులకు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా దృష్టి సారించాలని స్పష్టం చేశాను. ఈ అంశాలపై కమిటీ నివేదిక కోసం ఎదురుచూడకుండా ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని తెలిపాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు, ఇతర వర్గాల కష్టపడే వర్గాల వారికి భరోసా కల్పిస్తుంది. ఈ క్రమంలోనే ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తాను. వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తాను. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే, నేను స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై చర్చిస్తాను' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై పిటిషన్లను కొట్టేసిన హైకోర్టు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలవగా... బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది.రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తే 50 శాతం దాటుతుందని.. సుప్రీంకోర్టు తీర్పు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50 శాతం మించకూడదని పిటిషన్లు వేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ రెండు పిటిషన్లను కొట్టివేసింది.

## దేశంలో భారీగా మెడికల్ సీట్ల పెంపు

మొదటిపేజీ తరువాయి

. సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ (PG) సీట్లు, 5,023 ఎంబీబీఎస్ సీట్లు పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు 1,18,190కి, పీజీ సీట్లు 74,306కి చేరుకుంటాయి.మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025-26 నుంచి 2028-29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు (వైద్యులు, ఫ్యాకల్టీ, పారామెడికల్ సిబ్బంది) సృష్టించడంతోపాటు భారత దేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది.ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థ్యం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ (UHC) లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

## చేనేతలకు ప్రోత్సహంపై ఎమ్మెల్యేలతో వర్కింగ్ గ్రూప్

మొదటిపేజీ తరువాయి

దీనిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించాం, నివేదిక అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బెస్ట్ క్వాలిటీతో మంచి ఫ్యాబ్రిక్, డిజైన్ తో విద్యార్థులకు అత్యుత్తమమైన కొత్త యూనిఫాం ఇచ్చాం. గతంలో కంటే డ్యూరబిలిటీ, బ్రీతబిలిటీ ఎక్కువ ఉండే దుస్తులు ఇచ్చాం, బాయ్స్, గర్ల్ కు ఒకే విధమైన యూనిఫాం ఇచ్చాం. పాఠశాల విద్యశాఖలో అయిదేళ్లలో వెయ్యికోట్లు ఆదాచేయాలని అధికారులను ఆదేశించాం. టెండరు విధానం పారదర్శకంగా నడిపించాలని చెప్పాం. దీంతో గతఏడాది సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట విద్యార్థులకు అందించే కిట్స్, గుడ్లు, చిక్కీలలో రూ.200 కోట్లు ఆదా చేశాం. ఇదే విధానాన్ని అమలుచేసి అయిదేళ్లలో రూ. వెయ్యికోట్లు ప్రభుత్వ ఖజానాకు ఆదా చేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.చేనేతలను ప్రోత్సహించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో నిర్మాణాత్మకంగా కృషి చేస్తున్నాం. మంగళగిరిలో వీవర్స్ శాల ద్వారా చేనేత కార్మికులకు 40నుంచి 50శాతం ఆదాయం పెంచామని మంత్రి లోకేష్ చెప్పారు. డిజైన్లు, మార్కెటింగ్ పై టాటా టనేరాతో ఒప్పందం చేసుకున్నాం. మా వంతుగా చేనేత వస్త్రాలను ప్రమోట్ చేస్తున్నాం. గౌరవ సభ్యులు సమయం ఉన్నపుడు వీవర్స్ శాలను సందర్శించాలి. చేనేతలకు మెరుగైన ఉపాధి, ఆదాయం వచ్చేలా మార్కెట్ లింక్ చేసే అంశాన్ని అధ్యయనం చేయాలి. మేం మూడున్నరేళ్లుగా వీవర్స్ శాల ద్వారా చేనేతల ఆదాయం పెంచే ప్రయత్నం చేస్తున్నాం. అయినప్పటికీ ఈ వ్యవస్థలో ఇంకా దళారులు ఉన్నారు, చేనేతలను కాపాడుకునేందుకు దీర్ఘకాలిక ప్రణాళిక అమలుచేయాల్సి ఉంది. చేనేతలు వృత్తిపరంగా ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని

## శభాష్ కలెక్టర్ గారు..

మొదటిపేజీ తరువాయి

ప్రధానంగా దర్శనం కోసం భక్తులు వేచి చూచే సమయం తగ్గిం చడం... దర్శనానంతరం... లడ్డు ప్రసాదాల.. విక్రయ కేంద్రాల వద్ద రద్దీని నివారించడం... అన్న ప్రసాదం నిర్వహించే కేంద్రా లలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాం తమైన వాతావరణంలో భక్తులు అన్న ప్రసాదం స్వీక రించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. 36 సెక్టార్లలో వందల మంది సిబ్బంది మధ్య సమన్వయం సాధించి మహోత్కృష్టమైన రాష్ట్ర పండుగను అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరూ ఏడాది పొడవునా గుర్తుంచుకునేలా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను ప్రతి భక్తుడు అభినందించడం విశేషం.

## అన్నపూర్ణా దేవిగా దుర్గమ్మ

మొదటిపేజీ తరువాయి

అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణవల్లభే
జ్ఞాన వైరగ్య సధ్యర్థం. భిక్షాం దేహిచ
పార్వతి
మాత చ పార్వతీ దేవి పితా దేవో
మహేశ్వర:
బాంధవా: శివభక్తాశ్చ స్వదేశో భువనత్ర
యమ్

శరన్నవరాత్రి మూడో రోజైన ఆశ్వయుజ శుద్ధ తృతీయ రోజు అన్నపూర్ణ అలంకారం వేస్తారు. అన్నపూర్ణాదేవిని ఆహార దేవతగా పూజిస్తారు. ఈ అలంకారంలో ఉన్న అమ్మవారి దర్శనం దారిద్ర్యాన్ని దూరం చేస్తుందని భక్తులవిశ్వాసం. సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ ఆకలిదప్పులను దూరం చేస్తుంది. సాక్షాత్తు పరమేశ్వరుడికే భిక్ష పెట్టిన అన్నపూర్ణను దర్శించుకుంటే ఐశ్వర్య సిద్ధి కలుగుతుందని నమ్మకం. జీవుల ఆకలి తీర్చడాన్ని మించినది ఇంకే లేదని చెప్పడమే ఈ అలంకారం వెనుకున్న పరమార్థం. ఈ రూపాన్ని అర్చిస్తే బుద్ధివికాసం, సమయస్ఫూర్తి, బుద్ధి కుశలత సొంతమవుతుంది.


## పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి హామీ

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై కార్యకర్తలు చేస్తున్న పోరాటం అద్భుతం.. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ విస్తృత స్థాయి సమావేశం బుధవారం పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు, పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్లు హాజరయ్యారు.మామూలుగా ఏ ప్రభుత్వానికైనా ఐదేళ్లు పాలన చేయడానికి ప్రజలు అధికారం ఇస్తారు. ఎవరికేదైనా మినహాయింపు ఉంటుందంటే, ప్రజలకు మంచి పనులు చేసినందు వల్ల, మ్యానిఫెస్టోను పక్కాగా అమలు చేసినందువల్ల మనకు ఉంటుందనుకున్నాం. ఆ దిశలో మార్పు ఉంటుందని కూడా ఆశించాం. కానీ, మనకే పరిస్థితి ఆ రేంజ్‌లో రివర్స్ అయినప్పుడు, చంద్రబాబు మాదిరిగా మోసాలు చేస్తూ, అబద్ధాలు చెబుతున్న వ్యక్తికి తప్పనిసరిగా ప్రజలు బుద్ధి చెబుతారు.

కాలం చాలా వేగంగా తిరుగుతోంది. ఈ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు. మామూలుగా ఐదేళ్లు అంటే, చివరి ఏడాది ఎలక్షనీరింగ్ కింద తీసేస్తే నాలుగేళ్లు ఉంటుందనుకోవచ్చు. నాలుగేళ్లలో దాదాపు రెండేళ్లు పూర్తయ్యాయి. కళ్లు మూసితెరిచే లోగా మరో రెండేళ్లు పూర్తవుతాయి. ఇప్పటికే ఈ ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తోంది. మామూలుగా రెండేళ్ల తర్వాత పరిపాలన ఎలా ఉందనేది చూస్తే ప్రజల్లో ఈ తరహా వ్యతిరేకత కనిపించేది. కానీ చంద్రబాబు ప్రభుత్వం మీద ఇప్పటికే తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తోంది. ఇది ప్రతి ఇంట్లోనూ, ప్రతి గ్రామంలోనూ కనిపిస్తున్న విషయమే.ఒక ప్రభుత్వం నడుస్తూ ఉందంటే ఎవరైనా ఏమేం ఆశిస్తారు? ఆ ప్రభుత్వ కనీస బాధ్యతలు ఏవి అంటే.. ఆ ప్రభుత్వం విద్యాపరంగా మంచి విద్యావ్యవస్థను ఇస్తుందని అనుకుంటాం. వైద్య పరంగా ప్రతి పేదవాడికి మంచి చేస్తుందని, ఒక మంచి వైద్య వ్యవస్థ రాష్ట్రంలో ఉంటుందని అనుకుంటాం. రైతుకు అండగా, దండగా ఉంటుందనుకుంటాం. అలాగే ఒక ప్రభుత్వం ఏర్పడితే లా అండ్ ఆర్డర్ బ్రహ్మాండంగా పని చేయాలని, అది కూడా ఎలాంటి వివక్ష లేకుండా కొనసాగాలని, అలాంటి పరిస్థితి ప్రభుత్వంలో ఉంటుందని ఎవరైనా ఆశిస్తారు. ఓట్లు వేసినప్పుడు ఎవరైనా ఇవన్నీ కోరుకుంటారు. కానీ ఇప్పుడు విద్య, వైద్యం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్.. ఇలా ఏది తీసుకున్నా, కనపించేది తిరోగమనమే.రాష్ట్రంలో అన్యాయానికి గురైన ఏ కార్యకర్తల కోసం మీ సమక్షంలో డిజిటల్ బుక్ ను ఈరోజు లాంచ్ చేస్తున్నాం. రాష్ట్రంలో ఎక్కడ..ఎవరికి ఏ అన్యాయం జరిగినా ఈ డిజిటల్ బుక్ లో నమోదు చేస్తాం. రెండు రకాలుగా ఈ డిజిటల్ బుక్ పనిచేస్తుంది. ఒకటి ఛీజీజజ్టీఛ్ b౦జు.ఢీy- టటఛి p.ఛౌఝులో ఫిర్యాదు చేయవచ్చు. వెబ్ సైట్ లోకి ఎంటరై మీ ఫోన్ నంబర్ టైప్ చేయగానే..ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేయగానే లొకేషన్, కెమెరా పర్మిషన్ అడుగుతుంది. పర్మిషన్ ఇవ్వగానే.. మీకు జరిగిన అన్యాయాన్ని అడుగుతుంది. ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ అప్ లోడ్ చేసేందుకు సౌలభ్యం ఉంటుంది. మీరు ఎంటర్ చేసిన డాటా.. ఆ డిజిటల్ బుక్ లో స్టోర్ అవుతుంది. ఇది ఒక పద్ధతి. రెండోది ఐవీఆర్ ఎస్ విధానం. ఒక టెలిఫోన్ నంబర్.. 040–49171718 ఫోన్ నంబర్ కు ఫోన్ చేస్తే.. అన్యాయానికి గురైన వైయస్సార్ సీపీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేయవచ్చు. ఫోన్ చేసిన వెంటనే బీప్ సౌండ్ వస్తుంది. ఫోన్ చేసిన వారు తాము ఏ నియోజకవర్గం వారో చెప్పాలి తర్వాత..ఎవరిమీద ఫిర్యాదు చేస్తున్నారో.. జరిగిన అన్యాయం ఏమిటో? వంటి వివరాలు చెప్పాలి. ఆ విధంగా ఆ నంబర్ కు ఫోన్ చేయగానే దశలవారీగా సమాచారం తీసుకుంటారు. ఈ డిజిటల్ బుక్.. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు శ్రీరామరక్ష. మన రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత..ఆ డిజిటల్ బుక్ లో ఎంటర్ చేసిన కేసుల మీద ప్రత్యేక బందాలు ఏర్పాటు చేస్తాం. అన్యాయం చేసినవాళ్లు రిటైర్ అయినా.. రాష్ట్రంలో వారు లేకపోయినా..సప్త సముద్రాల అవతల ఉన్నా..అందరినీ పిలిపిస్తాం. చట్టం ముందు నిలబెడతాం. తప్పు చేసినవారికి శిక్ష పడేలా.. ఈ రోజు అన్యాయానికి గురైన వ్యక్తికి సంతోషం కలిగేలా అడుగులు దీనిద్వారా వేస్తాం.వాళ్లేదో రెడ్ బుక్..రెడ్ బుక్ అంటున్నారు.. రేపు డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో వాళ్లందరికీ అర్థం కావాలి అని అన్నారు.




## అమ్మవారి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో సాగాలి

మొదటిపేజీ తరువాయి

అనంతరం అమ్మవారి సన్నిధికి చేరుకొని అన్నపూర్ణ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ ఉపరాష్ట్రపతికి అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఉపరాష్ట్రపతి మీడియాతో మాట్లాడుతూ.... అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకోవడం దివ్యానుభూతి అని చెప్పారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విజయవాడ ఒకటని చెప్పారు. రాష్ట్రం అద్భుతమైన వృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణ 3

గురువారం, 25 సెప్టెంబర్, 2025


## జీఎస్టీ రేట్లు తగ్గింపు పై హర్షం వ్యక్తం చేసిన కలివరపు దాలిరాజు



ప్రజాభూమి: విశాఖపట్నం

జిఎస్టి రేట్లు మరియు సులభతర విధానాలు అమలుపట్ల అక్కయ్యపాలెం దాలిరాజు సూపర్ మార్కెట్ కలివరపు దాలిరాజు హర్షం వ్యక్తం చేశారు. జీఎస్టీ రేట్లు మరియు సులభతర విధానాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం దాలి రాజు సూపర్ మార్కెట్లో కేంద్ర మంత్రి సమక్షంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా దాలిరాజు కుమారుడు మధుసూధన రావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ నెల 22 నుండి కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ రేట్లు మరియు సులభతర విధానాలు అమలు పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని మధుసూధనరావు పేర్కొన్నారు.

## వరల్డ్ మెగా మారథాన్ విజేత కె కల్యాణ్

### ఇన్ లైన్ స్కేటింగ్, మారథాన్ పరుగు పోటీలలో ఘన విజయం

### ఘన స్వాగతం పలికిన కె ఆర్ ఎస్ ఎ శిష్యులు..



ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:

జర్మనీలోని బెల్జియం నగరంలో జరిగిన వరల్డ్ మెగా మారథాన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొని పథకాలు సాధించి తిరిగి విశాఖకు చేరుకున్న వుడా పార్క్, పీఎం పాలెం సమీపంలో ఉన్న కళ్యాణ్ రోలర్ స్పోర్ట్స్ వ్యవస్థాపకులు స్కేటింగ్ దిగ్గజం కూరపాటి కళ్యాణ్ కి ఘన స్వాగతం లభించింది. రాష్ట్రం తరపున ఎంపికైన ఆయన ఈనెల 20న జరిగిన ఇన్ లైన్ స్పీడ్ స్కేటింగ్ లో 42 కిలోమీటర్లు 21న జరిగిన 42 కిలోమీటర్ల మారథాన్ పరుగు పోటీలలో సకాలంలో పూర్తి చేసి 54 ఏళ్ల వయసులో ఘనవిజయం సాధించారు. ప్రపంచవ్యాప్తంగా 181 దేశాల నుంచి 80000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 8 వేల మంది విజేతలుగా నిలిచారు. స్కేటింగ్ మాస్టర్ కె కల్యాణ్ గతంలో ఇండియన్ స్కేటింగ్ మాజీ కోచ్గా బాధ్యతలు వ్యవహరించారు. అంతేకాకుండా జాతీయ స్థాయిలో పలు పథకాలు సాధించిన ఘనత ఆయన సొంతమని చెప్పుకోవాలి. అదే స్ఫూర్తితో ఆయన వద్ద శిష్యులుగా స్కేటింగ్ శిక్షణ పొందుతున్న శిష్యులు కూడా ఆయన బాటలోనే నడుస్తూ జాతీయ స్థాయిలో పలు పథకాలను సొంతం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్ కుటుంబ సభ్యులు,విశాఖ డిస్ట్రిక్ట్ రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ చంద్ర, ఉపాధ్యక్షుడు కరణం గంగాధర్, జాయింట్ సెక్రెటరీ రాజ్ కుమార్, కోచ్ లు ,వుడా పార్కు, పీఎం పాలెం వీకన్వెన్షన్ సమీపంలో ఉన్న కళ్యాణ్ రోలర్ స్పోర్ట్స్ అకాడమీ శిష్యులు, తల్లిదండ్రులు ఆయనకు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్కేటింగ్ మాస్టర్ కల్యాణ్ ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## మానసిక ఆరోగ్యం అవగాహన కార్యక్రమం




ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మిషన్ వారు చేపట్టిన జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ గుత్తా గిరి బాబు అధ్యక్షత వహించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి వ్యక్తి బహుముఖంగా వ్యవహరించవలసిన సందర్భంలో మానసిక వత్తిడి అనివార్యమైందని,ఈ ఒత్తిడి రుగ్మతగా మారకముందే మేలుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.క్లినికల్ సైకాలజిస్ట్ కె శ్రీనివాసరావు మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడానికి విద్యార్థులు అనుసరించాల్సిన వ్యూహాలను తెలియజేశారు. అనంతరం మానసిక వైద్య నిపుణులు డాక్టర్ హన్నా కోమలి మాట్లాడుతూ మానసిక రుగ్మతలకు కారణాలను వివరిస్తూ, అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను,చర్యలను వివరించారు.కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం విజయకుమార్ సమన్వయం చేయగా సిపిడిసి సభ్యులు ఎల్ వెంకటేశ్వర రావు,వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ ఎం రాంబాబు,కే రమేష్,ఎస్ పరమేశ, డాక్టర్ పిఆర్ కావ్య శ్రీ పాల్గొన్నారు.

## పెరుగు గూడెంలో" స్వస్థనారి స్వశక్తి పరివార్"అభియాన్

### కార్యక్రమాన్ని ప్రారంభించిన సీతంపేట బ్యాక్ అధ్యక్షులు యలమర్తి శ్రీనివాస్

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సహాయ సహకారాలతో నాణ్యమైన అత్యంత ఖరీదైన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను సైతం గ్రామీణ ప్రాంతాల్లో స్వస్తినారి స్వశక్తి పరివార్"అభియాన్ కార్యక్రమం ద్వారా అందిస్తుందని పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్, సీతంపేట సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు యలమర్తి వీర వెంకట సత్యనారాయణ అన్నారు. బుధవారం పెరుగు గూడెం గ్రామంలో వైద్య శాఖ అధికారులు తెలుగుదేశం పార్టీ , నాయకులతో కలిసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, ఎన్సీడీ స్క్రీనింగ్, క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భిణీ సంరక్షణ మరియు తల్లి రక్షణ (ఎం సి పి )కార్డ్ టీకాలు, రక్తహీనత స్క్రీనింగ్ మరియు మాసిక పరిశుభ్రత, ఆయుష్మాన్ భారత్ పి ఎంజిఏ వై, పోషణ ,క్షయ వ్యాధి మహిళల కోసం హెల్త్ చెకప్ లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ వృతి నైపుణ్య శిక్షణ ఇప్పించండీ

### ప్రెస్ అకాడమీ చైర్మన్ కోరిన ఏపీజేఎఫ్

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో చర్చించండి

### రాష్ట్రంలో జర్నలిస్టులందరకు ఇళ్ల స్థలాలు, ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సహకారం ఇప్పించాలి : ఏపీజేఎఫ్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో జర్నలిస్టులకు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడానికి సహకరించాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ ను ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం (ఏపీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు పి.శివ రాజేష్ కోరారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు జర్నలిస్టులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, వాటిని మార్చి గత ప్రభుత్వానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను మరల తిరిగి పునరుద్ధించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రాజేష్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కోరారు. జర్నలిస్టులకు గతంలో 10 లక్షల ప్రమాద బీమా వర్తించే విధంగా 2019 కు ముందు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అయితే ఆ సమయంలో దాదాపు పదుల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం జర్నలిస్టులకు ప్రమాద బీమాను ఇప్పించే విధంగా బాధ్యత తీసుకుందని, అయితే గత ప్రభుత్వం ఆ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పిర్ల. శివ రాజేష్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కు వివరించారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఎటువంటి ప్రయోజనకరమైన కార్యక్రమాలు చేయలేదని, ఈ ప్రభుత్వంలో జర్నలిస్టులకు ప్రయోజనకరమైన అన్ని స్కీములు పునర్ధించి, అమలు అయ్యే విధంగా ప్రభుత్వానికి అకాడమీ చైర్మన్ గా సూచించాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు కోరారు.ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు అన్ని ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని, అందులో భాగంగా మొదటగా విజయవాడ కేంద్రంగా నిర్వహించే విధంగా ప్రెస్ అకాడమీ సహకరించాలని కోరడంతో చైర్మన్ సురేష్ దానికి అంగీకారం తెలిపారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు కు సంబంధించి తేదీలను తెలియజేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా చూడాలని ఏపీజేఎఫ్ నాయకులు ఆయన ను కోరారు. జర్నలిస్టులకు ప్రమాద బీమా తో పాటు సహజ మరణానికి కూడా ఇన్సూరెన్స్ వర్తించే విధంగా చర్యలు తీసుకుంటే వందలాదిమంది జర్నలిస్టుల కుటుంబాలకు భరోసా గా, చాలా ప్రయోజనకరంగా ఉంటుందనీ ఏపీజేఎఫ్ నాయకులు ఆయన ను కోరడంతో ఆయన స్పందించి ఖచ్చితంగా జర్నలిస్ట్ ప్రమాద భీమా ను అత్యవసరంగా మరల అందుబాటులోకి తీసుకువచ్చి దానితోపాటు సహజ మరణానికి కూడా ఇన్సూరెన్స్ వర్తించే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలతో పాటు సమానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా సీనియర్ జర్నలిస్టులకు 15,000 రూపాయలు పెన్షన్ వచ్చే విధంగా చట్టాన్ని రూపొందించాలని, దేశంలో ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు దశాబ్ద కాలంగా ఆ పథకాన్ని అమలు చేస్తున్నాయని అదే తరహాలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమును అందుబాటులో తెచ్చేందుకు ప్రయత్నించాలని కోరగా వారు కచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు.ప్రెస్ అకాడమీ చైర్మన్ గా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ లు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన ఏపీజేఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కలిసిన వారిలో ఏపీజేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బ్రహ్మయ్య, రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకటరమణ రమణ, గుంటూరు జిల్లా ఏపీజేఎఫ్ నాయకులు సుభాష్, ఏపీజేఎఫ్ నాయకులు పసుపులేటి చైతన్య,ప్రశాంత్,కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. అంతముందు ఏపీజేఎఫ్ నాయకులు సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొంది,ప్రెస్ అకాడమీ లో బాధ్యతలు వహిస్తున్న భావనారాయణ ను సత్కరించారు

## దొంగలను అరికట్టడంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం..

### ప్రత్తిపాడు మండల కేంద్రంలో భారీ చోరీ..ఇప్పటికైనా కళ్ళు తేరవండి పోలీసులు..

### దొంగల సైర విహారం తో ఆందోళనలో ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



దొంగలు బాబోయ్ దొంగలు శీర్షిక తో ప్రజా భూమి పది రోజుల క్రితమే ప్రచురించి పోలీసులను అప్రమత్తం చేసిన ఏదో పత్రిక వాళ్లు రాస్తూ ఉంటారు అవేమీ పెద్దగా పట్టించుకోవసరం లేదని పరిస్థితికి వచ్చే సందర్భంగా గత రాత్రి ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన ప్రత్తిపాడు లోనే సురేష్ జువెలరీస్ షాప్ నందు దొంగలు పడి సుమారు 11 కేజీల వెండి నగలను చోరీ చేసుకుని దొంగలు పరారయ్యారు అనే వార్తలు వెలువడడంతో పోలీసులు తోపాటు క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ తో పాటు పరిశోధనలో పడ్డారు. ఈ పరిస్థితి రాకముందే ప్రజా భూమి దొంగల బాబోయ్ దొంగలు అనే శీర్షిక వచ్చిన వార్తను ఆనాడే పోలీసులు పోలీసు ఉన్నతాధికారులు దృష్టిసారించుకుంటే ఇలాంటి దొంగతనాలు ఈ ప్రాంతంలో జరిగి ఉండేవి కాదని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన ఏలేశ్వరం శీవార్ల లో నిర్మించిన జగనన్న కాలనీలు నివాసం యోగ్యం కాక ఇంటి యజమానులు ఆయా ఇండ్లలో నివాసం ఉండటం లేదు అని తేటతెలడం చేయడం జరిగింది. ఆయా ప్రాంతాలలో ఇతర రాష్ట్రాలకు ఇతర జిల్లాలకు చెందిన నేరస్తులు కుటుంబాలతో ఆయా జగనన్న కాలనీలలో ఉన్న ఇండ్లను సద్వినియోగం చేసుకుంటూ పిల్లాపాపలతో జీవిస్తున్నట్లు పోలీసుల దృష్టిని నేరగాళ్లు మళ్లించి వారి వ్యవహారాన్ని చుట్టుపక్కల మండలాల్లో చేసుకుంటూ పోతున్నారు. ఏలేశ్వరం పట్టణానికి దూరంగా ఉన్న ఈ జగనన్న కాలనీలలో లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న ఇండ్లను వేదికగా చేసుకుని వారు పరిసర మండలాల్లోని గ్రామాలలో రిక్కీలను నిర్వహించుకుంటూ సంచులతో బంగారం వెండి తదితర వస్తువులను వారు ఉంటున్న ఇండ్లపై ఉన్న నీళ్ల ట్యాంకర్ల లోను అలాగే వారు నివాసముంటున్న ఇండ్లకు సమీపంలో ఉన్న చెట్ల పైన తాడి చెట్ల పైన వాళు తస్కరించి తెచ్చిన బంగారాన్ని వెండిని ఉంచి ఎవరికి ఏ అనుమానం లేకుండా మసులుతూ రాత్రులు దొంగతనానికి వెళుతున్నారని సమాచారం ప్రజాభూమికి రావడంతో ఆ విషయాన్ని తేటతెల్లడం చేసింది. కానీ పోలీసు వ్యవస్థకు నేరుగా కూడా వివరించడం కూడా జరిగింది. ఏ ఒక్కరు దీనిపై దృష్టి సాదించకపోవడంతో దొంగలు విశ్రుమించి నేరాలను భారీగా చేస్తున్నారు.

ప్రత్తిపాడు లో మంగళవారం రాత్రి జరిగిన దొంగలు చోరీ చేసిన సురేష్ జువెలరీ షాప్ కూదంతా దూరంలోనే ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్, ప్రొబుషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయము ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయము ఉన్నాయి. కానీ దొంగలు రాత్రి సుమారు రెండున్నర గంటల సమయం లో ఆ షాపులోకి చొరబడి 11 కేజీల వెండి నగలు మరింత బంగారం చోరీ చేసి పరారైనట్లు సీసీ కెమెరాలు వచ్చిన విధంగా పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. చేతులు కాలకముందే ఆకులు పట్టుకుంటే చేతులు కాలేవి కాదు కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జగనన్న కాలనీలాల్లో నివాసం ఏర్పాటు చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న సుమారు 70 నుండి 80 మంది దొంగల కుటుంబాలను కల్లారా చూసిన ప్రత్యక్షశాలు కథనాలు ప్రజా భూమి ముందే పోలీసుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేకపోయింది అని ప్రజలు పోలీసులు పై ఆక్షేపణ చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు దొంగతనాలు పైన గంజాయి సేవిస్తున్న యువత పైన విద్యార్థుల పైన బహిరంగంగా మద్యం సేవిస్తున్న వ్యక్తులపైన మోటార్ బైకులపై ముగ్గురు వంతెన ఎక్కి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తులపైన దృష్టి సారించి పోలీస్ వ్యవస్థ చర్యలు చేపట్టకపోతే మరిన్ని నేరాలు ఘోరాలు ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న ఏలేశ్వరం ప్రత్తిపాడు శంఖవరం రౌతులపూడి జగ్గంపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న కిర్లంపూడి గండేపల్లి జగ్గంపేట గోకవరం తదితర ప్రాంతాలలో దొంగలు శైరా విహారం చేసి ప్రజల కంటిమీద కునుకు లేకుండా తమ ఆస్తులకు భద్రత లేకుండా పోతుందని ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వైష్ణవి దేవి రూపంలో అమ్మవారు దర్శనం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆమలక లక్ష్మీనారాయణ స్వామి వారి దేవస్థానము జవహర్ నగర్ కాలనీ నందు దసరా శరన్నవరాత్రుల మహోత్సవములు ఘనంగా నిర్వహిం చారు ఈరోజు బుధవారము శ్రీ వైష్ణవి అమ్మవారు అలంకరణ లో భక్తులకు దర్శనంఈరోజు ఉభయదారులుగా శ్రీమతి లలితమ్మ గ్రూప్ సభ్యులు ఏరువ సత్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు ఆలయ పూజారి కె రఘునాథచార్యులు పూజా కార్యక్రమంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ డివి కృష్ణారెడ్డి గోళ్ళ వరలక్ష్మి కందుల వేణుగోపాల రెడ్డి జి వెంకట్ రెడ్డి సిహెచ్ మల్లారెడ్డి ఎస్ యోగి రెడ్డి ఏరువ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు ఈరోజు ఉత్సవాలలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేసినారు అనంతరము తీర్థ ప్రసాదములు భక్తులకు అందజేశారు

## మలపాటిపల్లిలో స్వస్త వారి స్వశక్త్ పరివార్ అభియాన్

ప్రజాభూమి మార్కాపురం




:మండలంలోని గజ్జలకొండ సచివాలయం 2 పరిధిలోని మలపాటిపల్లి గ్రామంలో బుధవారం వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి మహిళల సంపూర్ణ ఆరోగ్యం కొరకు స్వస్త్ వారి సశక్త్ పరివార్ అభియాన్ 'ఆరోగ్యవంతమైనమహిళా శక్తివంతమైన కుటుంబం'ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.అనంతరం వైద్యాధికారులు కిషోర్ కుమార్ రెడ్డి,సాయి చరణ్ తేజలు పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న వైద్య శిబిరాల వలన మహిళలలో వివిధ రకాలైన వ్యాధులను గురించి అవగాహన కల్పించి,వైద్య చికిత్సలు చేయడం జరుగుతుందని,వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందనితెలిపారు.ఈకార్యక్రమంలో హెచ్విజయలక్ష్మి, సిహెచ్ఓలు సంధ్య, అనంతరాములు, ఏఎన్ఎంలు హెప్సీ,అన్నమ్మ,జయలక్ష్మి,ఆశా వర్కర్లు సుబ్బమ్మ ,నాసరమ్మలు పాల్గొన్నారు.

## ఓట్ చోరీపై లో కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం బిజెపితో కలిసి ఎన్నికల కమిషన్ దేశంలో ఓట్ల తొలగింపునకు నిరసనగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా ఏపీసీసీ చీఫ్ శ్రీమతి వైఎస్ షర్మిలారెడ్డి ఆదేశాను సారం, డిసిసి అధ్యక్షులు షేక్ సైదా సూచన మేరకు ఈరోజు మార్కాపూర్ పట్నంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ సారధ్యంలో పట్నంలోని ప్రధాన వీధుల్లో సంతకాల సేకరణ చేపట్టారు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సంతకాలు చేసి ఉద్యమానికి సహకారాన్ని అందించారు, మార్కాపూర్ పట్నంలోని 35 వార్డుల్లో పదివేల సంతకాలు చేయాలని పట్టణ కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, పిల్ల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షఫీ పాల్గొన్నారు.

## గతంలో పాలించిన వైసిపి నాయకులకు ప్రజలు గుర్తుకు రాలేదేమో

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బిజెపి నియోజకవర్గ నాయకులు పివి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు నిర్వహించిన విలేకరుల సమావేశంలో అధికారులు చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వమే చేసిందని మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలను మీ పాలన సమయంలో పూర్తిచేసి యువతకు అందిస్తే ఏ ప్రభుత్వమైనా అప్పట్లో అడ్డుపడిందాని అన్నారు. అమరావతి టు అనంతపురం ఎక్స్ప్రెస్ హైవేను అడ్డుకున్నది మీరు కాద అని ప్రశ్నించారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనత వైసీపీ ది కాద అని ఎద్దేవ చేశారు. ఇసుక మట్టి రేషన్ బియ్యం మాఫియా పై మీ వద్ద ఆధారాలు ఉంటే సంబంధిత అధికారులను ప్రశ్నించాలని అన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి కావాలంటే మార్కాపురం జిల్లా కావలసి ఉండి కూడా జిల్లా కావాలని మీరు చేయవలసిన పనిని చేయకుండా జిల్లా కాకుండా అడ్డుకుంది ఎవరని అడిగారు. వైసీపీ నాయకులు చేసిన తప్పులన్నీ చేసి ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై రుద్దడం మీకు సబబేనా అని ప్రశ్నించారు. ఎవరో ఎక్కడో తప్పులు చేస్తే ఆ తప్పులన్నీ కూటమి ప్రభుత్వంపై నెపం మోపడం మంచిది కాదని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, రూరల్ అధ్యక్షులు శేశిరెడ్డి, గురునాథం సుజాత తదితరులు ఉన్నారు.

## మెడికల్ కాలేజీల అంశం లోపిపిపి విధానమే సరైందని ప్రజలు అంగీకరిస్తే!రాజకీయాల నుంచి తప్పుకుంట

### చర్చకు సిద్ధమా..?మార్కాపురం ఎమ్మెల్యేకు...మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు సవాల్.

ప్రజాభూమి మార్కాపురం

రాష్ట్రంలో 10 మెడికల్కాలేజీలనిర్మాణం,నిర్వహణ పిపిపి విధానంలో చేపట్టడం సరికాదని,వైద్య విద్యార్థులకు,పేద రోగులకు ఈ నిర్ణయం వల్ల తీరని అన్యాయం జరుగుతుందని దానికి వ్యతిరేకంగా ఈ నెల మార్కాపురం వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో 19న నిరసన వ్యక్తం చేసిన సంగతి విధితమే!దీనిపై స్థానిక శాసనసభ్యులు నారాయణ రెడ్డి ఈ నెల 21న మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలకు దీటుగా సమాధానం ఇస్తూ వైఎస్సార్సీపీ సమన్వయ కర్త మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మంగళవారం సాయంత్రం తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ మెడికల్ కాలేజీ,వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పై చర్చకు రావాలని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కీ సవాల్ విసిరారు.ఈ సందర్బంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలనే సదాశయంతో 17 మెడికల్ కాలేజీలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టి 2023 నాటికి మూడు కాలేజీలను ప్రారంభించిందన్నారు..ఎమ్మెల్యే కందుల



నారాయణరెడ్డి మీడియా సమావేశంలో అధికారం ఉందనే అహంభావంతో ప్రత్యర్థి పార్టీ వారిని 'వాడు, వీడు'అంటూ సభ్యత లేని మాటలతో విమర్శించడం పట్ల రాంబాబు తీవ్రంగా స్పందించారు..ప్రత్యేకించి ప్రయివేట్ చేతుల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ పెడితేనే బాగుంటుందని ప్రజలు చెప్తే తాను వారికి క్షమాపణలు చెప్పి, రాజకీయాల నుంచి తప్పుకుంటానని,కానీ ప్రజలు ప్రభుత్వమే స్వయంగా చేపట్టాలని ప్రజలు చెప్తే మీరు పదవులేమీ త్యాగం చేయకుండానే ఆ బాధ్యతను తీసుకోవాలని హితవు పలికారు..ఈ సవాలును ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్వీకరించి చర్చకు తేదీ,సమయం,స్థలం నిర్ణయించాలన్నారు.పిపిపి విధానం వల్ల ప్రజలకు ఒరుగుతుందని ఎమ్మెల్యే చెప్పడాన్ని,ప్రైవేట్ భాగస్వామ్యం 33 ఏళ్లుగా పేర్కొనడాన్ని ఆయన తప్పు పట్టారు.టెండర్ నోటిఫికేషన్ పరిశీలిస్తే 66 ఏళ్ళుగా ఉండటాన్ని గమనించాలన్నారు.మీడియా,ప్రజల సమక్షంలో జరిగే చర్చలోనే నిజానిజాలు తెలుతాయని,ప్రజలే అంతిమ నిర్ణేతలని రాంబాబు అన్నారు..ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి చేస్తున్న అవినీతి పై త్వరలో ఒంగోలు లో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు..

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం, 25 సెప్టెంబర్, 2025

# దెందులూరు నర్సింగ్ కళాశాలలో ఆయుధ పూజ

దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి



దెందులూరు బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల లో దసరా పండుగ ను పురస్కరించుకొని కళాశాలలో ఆయుధ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని అదేవిధంగా నేపథ్యాన్ని అనగా చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని విద్యార్థులు తెలియజేశారు. సైన్స్ ప్రకారం ఈ కాలంలో పనిముట్లు ఎక్కువ పాడవ్వడానికి ఆస్కారం ఉంటుంది .కాబట్టి వాటిని శుభ్రపరచడం తప్పనిసరి అని కార్మికులు, వాహనదారులు ,కుల వృత్తుల వారు ఇతర రంగాల్లో పనిచేసే వారంతా తమ ఆయుధాలను శుభ్రం చేసి పూజ నిర్వహిస్తారు. ఇలా చేయటం ద్వారా తాము ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా ఉంటామని తాము చాపట్ట బోయే ప్రతి పనిలోనూ విజయం సాధిస్తామని నమ్ముతారు. ఆ ఆచారం సైనికుల ఆయుధా లతో ముడిపడి ఉంది .ఇది దేశ రక్షణ పట్ల బలం ,ధైర్యం అంకిత భావాన్ని సూచిస్తుంది .ఇది విధుల పట్ల అప్రమత్తంగా, అంకితభావంతో ఉండాలని మనకు నేర్పుతుంది. విద్యార్థులు యొక్క అస్త్రమైన పుస్తకం మరియు పెన్నును విద్యార్థులు చక్కటి రంగవల్లి తో అలంకరించారు .అదేవిధంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులకు పుస్తకము పెన్ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలోఘనంగా "ఎన్ ఎస్ ఎస్ డే" వేడుకలు

ప్రజా భూమి, కామవరపుకోట




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు " ఎన్ఎస్ఎస్ డే" వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావుమాట్లాడుతూ విద్యార్థులందరూ సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం కళాశాల ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.జి. శ్రీనివాస రావు జాతీయ సేవా పథకం యొక్క ఆవిర్భావం, లక్ష్యాలు, విధులు మరియు వాలంటీర్స్ చేయవలసిన వివిధ కార్యక్రమాల గురించి వివరించడంతో పాటు విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన పోస్టర్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు తో పాటు ఎన్ ఎస్ ఎస్ విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె.ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి రాజు, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తాయి

## స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్- జగదీశ్వరి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలిగించి శరీరానికి ఆరోగ్యాన్ని అందిస్తాయని స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. అక్టోబర్ ఐదు నుండి ఎనిమిదో తారీకు వరకు జెసాఫ్ ఆధ్వర్యంలో అనంతపురంలో జరగనున్న జర్నలిస్టు క్రికెట్ పోటీలకు వెళుతున్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జట్టును ఆమె అభినందించారు. క్రికెట్ జట్టుకు ఆమె స్పోర్ట్స్ షూస్ ను అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్రంలో వారి సంక్షేమం కొరకు కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. అనంతపురంలో జరిగే క్రికెట్ పోటీలకు వెళ్లే ఉమ్మడి జిల్లా జర్నలిస్టులు క్రికెట్ కప్ తో తిరిగి రావాలని ఆమె ఆకాంక్షించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జట్టు సారథి మోడియం ప్రసాద్, నాగేంద్ర, రామకృష్ణ రాజు, మురళి, హరికృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

# దెందులూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన కమిటీ చైర్మన్ గా కలపాల శ్రీహరి

## శాసనసభ్యులు చింతమనేని చేతుల మీదుగా శ్రీహరికి ప్రమాణ స్వీకారం

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:



రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలనతోపాటు ప్రజలకు మరింత మెరుగైన విద్య,వైద్య సదుపాయాలు అందించడమే కూటమీ ప్రభుత్వ లక్ష్యమని" దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దెందులూరు మండలంలోని దెందులూరు గ్రామంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా నియమించబడిన కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి తో పాటు కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన కమిటీ సభ్యులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్. ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న పలువురిని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూఅనారోగ్యంతో బాధపడుతున్న పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అదేవిధంగా మరోవైపు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించి వారికి అండగా నిలుస్తున్నామని, గ్రామీణ స్థాయిలో సైతం మెరుగైన వైద్య సేవలు లభించేలా మరిన్ని చర్యలు చేపడతామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

# గిరిజన గ్రామాలలోని అంగన్వాడీలంటే అధికారులకు చులకన!

**అంగన్వాడి సెంటర్ అనాదిగా మిగిలిపోయింది!**

**పుష్కరాలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు!**

**లక్షలాది రూపాయలు అద్దెకు పోస్తున్న నెరవేరని లక్ష్యాలు!**

**సౌకర్యాల లేమితో సంవత్సరం సంవత్సరం తగ్గిపోతున్న పిల్లలు!**



ప్రజాభూమి, జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతంలోని అంగన్వాడీ సెంటర్ల పైన అధికారులకు చిత్తశుద్ధి కరువైంది. గిరిజన పిల్లల పైన చులకన భావం ఏర్పడుతుంది. ఏళ్ల తరబడి పట్టించుకోకుండా జిలిగిమిల్లి మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీలో పాముల వారి గుడిలో ఉన్న సెంటర్ పైన అధికారులకు ఏమాత్రం శ్రద్ధ లేదని నిరూపిణ అవుతుంది. సెంటర్ నిర్వాహకరాలు ప్రతి మీటింగులోనూ తమ సెంటర్లో బిల్డింగు గురించి కాగితాలు పెడుతూనే ఉంది అంటే దీనికి అర్థం పడుతుంది. అధికారులకు ఏమాత్రం గిరిజనుల పైన మమకారం లేదని తెలుస్తుంది. 1970లో కాలనీ తో పాటు ఈ గ్రామంలో అంగన్వాడీ సెంటర్ కి కూడా భూమిని కేటాయించి అంగన్వాడి సెంటర్ నిర్మాణం చేపట్టారు. కొంతకాలం సక్రమంగా జరిగిన కాలక్రమమైన బిల్డింగ్ బీటలు ఇచ్చి కులాడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో అనేక సంవత్సరాల నుండి దరఖాస్తు చేస్తూనే ఉన్నారు. అధికారులు వచ్చి పర్యవేక్షణ చేస్తూనే ఉన్నారు. చేస్తూనే ఉన్నారే తప్ప కాగితం మాత్రమే కదల్లేదు బిల్డింగ్ మాత్రం నిర్మాణం జరగలేదు. ఐటీడీఏ పరిధిలో నిధులు పుష్కలంగా ఉన్న అంగన్వాడి సెంటర్లు మాత్రమే నిర్లక్ష్యం చేస్తున్నారు. నిధులు లేని తో ఉంది అనుకుంటే ఎనర్జీసీలో కానీ, పిఆర్ డిపార్ట్మెంట్ నుండి గాని, వివిధ నిధుల నుండి వాడుకునే సౌకర్యం ఉన్నప్పటికీ ఈ సెంటర్ పైన అధికారులు మౌనం వహిస్తున్నారు. రాజకీయ నాయకులు ఈ సెంటర్ పైన సీత కన్నేశారు. సెంటర్ మాత్రానికి ఆ ఇంటి వద్ద కొంతకాలం, ఆ ఇంటి వద్ద కొంతకాలం నిర్వహిస్తున్నప్పటికీ సరియైన వసతి లేకపోవడంతో ప్రతి సంవత్సరం పిల్లల సంఖ్య తగ్గుతూ వస్తుంది. లక్షల రూపాయల అద్దె చెల్లిస్తున్న పట్టించుకోని ప్రభుత్వ అధికారులు.ఈ సెంటర్లో ఏ ప్రమాదం ఎప్పుడు జరుగుతుందోనని గిరిజన పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రైవేటు పాఠశాలలకు తలకు మించి భారమైన పంపిస్తున్నారు. గతంలో రెండు పర్యాయాలు బిల్డింగు మంజూరు అయిందని హడావుడి చేశారు. ఏమైందో ఏమోగానీ అది కాస్త మూల పడింది. అంగన్వాడి సెంటర్లు నిలువెత్తు గడ్డి పెరిగింది. చుట్టుపక్కల ప్రాంతపు వారు ఇళ్లల్లోకి పాములు పురుగులు వస్తాయి అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలోనైనా అంగన్వాడి సెంటర్ నిర్మిస్తారని ఈ ప్రాంతపు గిరిజనులు ఆశాభావంతో ఉన్నారు.

# రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి విషయం తీసుకెళ్తాం!

## " కోట" తాసిల్దార్ కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమం!

## నాయకులకులస్తులు నిరసన మూడవ రోజు!

ప్రజాభూమి, కామవరపుకోట






నాయకులు కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్ల విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళుతున్నట్లు మాజీ జెడ్పిటిసి గంటా సుధీర్ అన్నారు.నాయకా కులస్తులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కామవరపుకోట తాసిల్దార్ ఆఫీస్ నందు వంటావార్పుతో రిలే నిరాహార దీక్షలు కొమరం భీం నాయక కులస్తుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా పోరాడుతున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో సావు రేవుగా భావించి బడి ఈడు పిల్లలతో మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పిల్లా జల్లతో వంటవార్పును కొనసాగిస్తున్నారు. రాజకీయ నాయకులు మద్దతు రోజురోజుకు పెరుగుతుంది. మాజీ జెడ్పిటిసి గంట సుధీర్ మాట్లాడుతూ 2014లో తమ ప్రభుత్వ హయాంలో సర్టిఫికెట్లు అందించామని అనివారే కారణాల వల్ల నిలుచుకుపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఎస్టి కులస్తులకు కొనసాగుతూ ప్రస్తుత సర్టిఫికెట్లు ఇవ్వపోవడం విచారకరమన్నారు. దీనిపై రాష్ట్ర విద్య శాఖ మంత్రి లోకేష్ దిష్టికి తీసుకు తీసుకెళుతున్నామని ఆయన అన్నారు. ఇప్పటికే అపాయింట్మెంట్ పొందామని నాయకులకు పెద్దలతో విద్యాశాఖ మంత్రిని కలవనున్నట్లు చెప్పారు. వీరికి మద్దతుగా టిడిపి చింతలపూడి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, , జనసేన మున్నంగి శ్రీనివాసరావు నాయకులు సంఘీభావం తెలుపుతున్నారు.కొమరం భీమ్ కులస్తుల సంఘం ప్రెసిడెంట్ రాంబాబు, జనరల్ సెక్రటరీ గోధుమ మధుబాబు, ట్రెజరర్ మీనింగ్ నరసింహారావు, మేనుగుల దుర్గారావు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# మహిళలకు బాసటగా అసెంబ్లీలో గళమెత్తిన రోషన్

(చింతలపూడి) ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రత్యేక ప్రతినిధి



కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టపరంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న శ్రీ స్త్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర సరిహద్దుల్లో సైతం అమలు చేయాలని చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సుంగా రోషన్ కుమార్ మహిళలకు బాసటగా అసెంబ్లీలో తన వాణి అనిపించారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ శ్రీ శక్తి పథకం ద్వారా కోట్లాదిమంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని మహిళా లోకం అంతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకంపై హర్ష వ్యక్తం చేస్తున్నది అన్నారు. కానీ చింతలపూడి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో ఉండటం వలన సరిహద్దు ప్రాంతం వరకు మహిళలకు స్త్రీ శక్తి పథకం అమలు కావడం లేదని అన్నారు. రాష్ట్ర సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాల వారికి స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయాలని, ఆంధ్ర నుండి తెలంగాణ మళ్ళీ ఆంధ్ర లో ప్రవేశించే అర్హత ఉన్న మహిళలకు స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యే రోషన్ అసెంబ్లీలో ప్రస్తావించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సక్రమంగా జరుగుతున్నాయి అని రోషన్ అసెంబ్లీలో అన్నారు.

# పాలకొల్లులో పెళ్లి సందడి

## మంత్రి నిమ్మల కుమార్తె శ్రీజ, పవన్ ల వివాహ వేడుక...

## వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి దంపతులు, తనయుడు లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వరుడు పవన్ వివాహ వేడుక బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు, వారి కుమారుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్వయంగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి వధూవరులకు నూతన వస్త్రాలు బహూకరించారు. రామానాయుడు కుమార్తె వివాహ వేడుక సందర్భంగా క్షీరపురి లోని ప్రతిఇంట పెళ్లి సందడి హడావిడి కాన వచ్చింది. బ్రాడీపేట బైపాస్ రోడ్ లో 16 ఎకరాల విశాల ఖాళీ స్థలంలో భారీ ఎత్తున కళ్యాణ మండప ప్రాంగణం వేడుకకు వేదికగా మారింది. అమరావతి నుంచి నేరుగా హెలికాప్టర్లో వచ్చిన చంద్రబాబు దంపతులు, లోకేష్ లకు మంత్రి రామానాయుడు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. హెలిపాడ్ నుంచి వివాహ వేడుక వేదిక వరకు కాన్వాయ్ లో వచ్చిన చంద్రబాబు దంపతులు, లోకేష్ లకు రహదారికి ఇరువైపులా పెద్ద సంఖ్యలో పసుపు చీరలు ధరించి నిలుచున్న సాధికార మహిళలు పూల వర్షం కురిపించారు. మంత్రి రామానాయుడు గజమాల వేసి అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. వధూవరులను ఆశీర్వదించిన సీఎం దంపతులు, లోకేష్ లు మంత్రి రామానాయుడు సూర్యకుమారి దంపతులను, వరుడు తల్లిదండ్రులు యిర్రింకి వెంకట సూర్య సత్యనారాయణ, కరుణామణి దంపతులతో కొద్దిసేపు ముచ్చటించారు. దాదాపు గంటసేపు అక్కడే సరదాగా గడిపారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీ మంత్రులు తోట సీతారామలక్ష్మి, పితాని సత్యనారాయణ,కొత్తపల్లి సుబ్బారాయుడు, పీతల సుజాత, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, ప్రజలు హాజరయ్యారు.



**సీఎం కు ఘన స్వాగతం పలికిన మంత్రులు, అధికారులు** :సీఎం చంద్రబాబు కు ముందుగా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఘజమాల తో స్వాగతం పలికారు. సీఎం కు స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ,మంత్రులు గొట్టిపాటి రవికుమార్,జెడ్ పి ఛైర్పర్న్ గంట పద్మ శ్రీ,, కార్పొరేషన్ చైర్ పర్సన్లు మంతెన రాంరాజు, కొత్త పల్లి సుబ్బారాయుడు,పీతల సుజాత,కలెక్టర్ చదలవాడా నాగ రాణి, ఎస్పీ ఏ ఎన్ అస్మి, జేసి రాహుల్ కుమార్ రెడ్డి,ఆర్ డి ఓ దాసి రాజు, ఎమ్మెల్యే లు పితాని సత్య నారాయణ, అరిమిల్లి రాధా కృష్ణ,మాజీ ఎమ్మెల్సీ అంగర రామోహన్, మున్సిపల్ కమీషనర్ బి విజయ సారధి తదితరులు వున్నారు.

# గాయత్రీ దేవి అమ్మవారికి వెండి పంచ హారతి సమర్పణ

ప్రజాభూమి, కామవరపుకోట



లలితాశ్రీపీఠంనందు ఈరోజు అమ్మవారు గాయత్రీదేవిగా పూజలు అందుకున్నారు. ప్రాతఃకాలమున అమ్మవారికి శ్రీచక్ర రాజమునకు యజమానులచే గోక్షీరాభిషేకం, త్రిదేవీ అష్టోత్తరశతనామార్చన పూజలు నిర్వహించారు. అనంతరం త్రికాలస్వరూపమైన గాయత్రీ దేవీ విశిష్టతను భక్తులకు అర్చకులు దుర్గబాబు, శ్రీనివాసన్ తెలియజేసారు. ఈరోజు కడించర్లవిశాలిగుప్త మరియు వారికుమారులు వెండిపంచ హారతిని లలితాపరమేశ్వరికి సమర్పించారు.అనంతరం యజమాను లకు మహదాశీర్వచనం చేసి తీర్థప్రసాద వితరణ,అన్నప్రసాదవితరణ చేసారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



ప్రజా భూమి, జీలుగుమిల్లి

భారతదేశ ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17వ తారీకు నుంచి అక్టోబర్ 2వ తారీకు వరుకు సేవా పక్షోత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఒక గ్రామంలో కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులుగుడ్ల రాంబాబు చెప్పారు.ఈ సందర్భంగా రోజున దర్భగూడెం గ్రామంలో స్థానిక బస్టాండ్ వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



దేవీ నవరాత్రుల సందర్భంగా జీలుగుమిల్లి మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీలో గల పాములు వారి గూడెం లోని రామాలయం వద్ద అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అక్టోబర్ రెండో తేదీ వరకుకు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులుచెప్పారు. మూడవరోజు రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో ఉత్సవాలలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎంద్రప్రగడ నారాయణరావు మోహిని దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. ఉదయం సాయంత్రం మహిళా భక్తుల ఆధ్వర్యంలో దేవి దేవి స్తోత్రాలు, లలిత సహస్ర పట్టిస్తున్నారు. సాయంత్రం ప్రత్యేక పూజలు భజన కాలక్షేపం, అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేస్తున్నారు.

# స్వస్తినారి స్వస్తి అభియాన్‌లో వైద్య శిబిరం




ప్రజా భూమి, కామవరపుకోట

స్వస్తినారి స్వస్తి అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి పొన్నాల అందిత అన్నారు.కామవరపుకోట మండలం ఈస్ట్ ఎడవల్లి గ్రామం లోని కళ్యాణ మండపంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దినం పురస్కరించుకుని స్వస్తి నారి-స్వశక్తి పరివార్ అభియాన్ సందర్భంగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరములోని మహిళలకు రక్తహీనత, క్షయ వ్యాధి పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఏ బి హెచ్ ఎ ఐడి రిజిస్ట్రేషన్ కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలోని ఈస్ట్ యడవల్లి గ్రామ సర్పంచ్ పొన్నాల అనిత, గ్రామస్తులు, అనేకమంది పేషెంట్లు పాల్గొన్నారు.

ఐటీడీఏలు బలోపేతం అయితేనే గిరిజనుల బతుకులు బాగుపడతాయి

# శాసనసభలో తన వాణి వినిపించిన పోలవరం శాసనసభ్యులు- బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



అసెంబ్లీ సమావేశం లో 5వరోజు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రసంగించారు. గిరిజనుల స్థితిగతులు జీవన విధానం సుందరీకరిం చాలని, ఐటీడీఏ లు అభివృద్ధి సాధించాలని, అప్పుడే గిరిజనులు బతుకులు బాగుపడతాయని ఆయన అన్నారు. ఐ టి డి ఏ కు నిధులు పుష్కలంగా ఉంటేనే గ్రామాలలో అభివృద్ధి జరిగిందని శాసనసభకు తీసుకొచ్చారు. ప్రభుత్వాలు మారిన గిరిజన స్థితిగతులు మాత్రం మారడం లేదని, నిధులుంటేనే అభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు. అలాగే నియోజకవర్గం పర్యాటక రంగం వృద్ధి చెందాలని పోలవరం నియోజవర్గం అనేక ప్రాంతాలలో పర్యాటకానికి అనుకూలంగా ఉన్నాయని మాట్లాడారు. ఏది ఏమైనా పోలవరం నియోజవర్గం పైన శాసనసభలో తనదైన పందాల్లో తీసుకుని వెళుతున్నారు. ఆయన ఆశించినట్లుగా నిధులు పుష్కలంగా వస్తాయని ఆశిద్దాం.

ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

గురువారం, 25 సెప్టెంబర్, 2025

# పారిశుద్ధ్య కార్మికుల పనితీరు బావుంది

ప్రజా భూమి గండేపల్లి



మండల కేంద్రమైన గండేపల్లి లో బుధవారం కాకినాడ జిల్లా డిపిఓ రవికుమార్ ఆకస్మకతనికి నిర్వహించారు దీనిలో భాగంగా సెక్రెటరీ పనింద్ర కుమార్ కు కొన్ని సూచనలు తెలియజేశారు. గ్రామంలో కొంతమంది మహిళలను ప్రతిరోజు ఇంటింటికి వచ్చి చెత్త సేకరిస్తున్నారా అని ఆరా తీశారు. వాకి టాకీ భేష్ అని వాటిని పరిశీలించారు. మరియు గ్రామంలో పారిశుధ్యంలో కార్మికులు బాగానే పనిచేస్తున్నారని అభినందించారు. అయితే ట్రాక్టర్లతో పాటు ట్రై సైకిల్ కూడా గ్రామంలో తిప్పాలని ప్రతిరోజు గ్రామంలో పారిశుధ్య కార్మికులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు కొన్ని పాడైన ట్రై సైకిళ్లను వెంటనే రిపేరు చేయించి అవి అందుబాటులో పెట్టాలని సూచించారు అదేవిధంగా వర్మీ కంపోస్ట్ షెడ్డును పరిశీలించారు ఆ ఖాళీ స్థలంలో కొబ్బరి చెట్లు మామిడి చెట్లు ఎక్కువగా పెంచి పంచాయతీకి ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ గ్రామ సెక్రెటరీ పనింద్ర కుమార్ మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఆదిత్య ఎన్.ఎస్.ఎస్.డే వేడుకలు

ప్రజా భూమి గండేపల్లి.



ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఎన్.ఎస్.ఎస్. డే ను సెప్టెంబర్ 24, 2025న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సామాజిక సేవాభావన, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాగుణం పెంపొందించడానికి ఒక వేదికగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ ప్రో చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి ఎన్.ఎస్.ఎస్. పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ఎన్.ఎస్.ఎస్. యొక్క మోటో "నాట్ మీ బట్ యు " గురించి వివరించారు. విద్యార్థులు సమాజానికి అంకితభావంతో సేవ చేయడం ద్వారా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి అని ఆయన పిలుపునిచ్చారు. తరువాత స్టూడెంట్ అఫైర్స్ డీన్ డా. డి. కిషోర్ ప్రసంగిస్తూ, ఎన్.ఎస్.ఎస్. ద్వారా విద్యార్థులు నాయకత్వం, క్రమశిక్షణ, సమాజం పట్ల జాగృతి వంటి విలువలు అలవర్చుకుంటారు అని వివరించారు. ఎన్.ఎస్.ఎస్. అనేది కేవలం ఒక కార్యక్రమం కాదని, అది యువతలో మార్పు తీసుకొచ్చే ఉద్యమం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఉత్తమ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేయగా, ఎన్.ఎస్.ఎస్. లో రెండు సంవత్సరాల సేవలు పూర్తిచేసిన వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సత్కారాలు విద్యార్థులలో మరింత ఉత్సాహాన్ని నింపాయి. కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు బి. రాంబాబు, డా. ఐ.వి. వీరాంజనేయులు, ఎల్. పరిణయ శ్రీ సహకరించారు. వారి మార్గదర్శకత్వం, విద్యార్థుల కృషి ఈ వేడుకలు విజయవంతం చేశారు.చివరిగా, ధన్యవాదాలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ ఎన్.ఎస్.ఎస్. డే వేడుకలు విద్యార్థులలో సామాజిక సేవా స్పృహ ను పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రేరణిచ్చాయి.

# జాతీయ రహదారి దాబాల వద్ద యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం

ప్రజా భూమి గండేపల్లి.



16వ నెంబర్ జాతీయ రహదారి దాబా హోటల్లో వద్ద వాహనాల పార్కింగ్ పై పోలీస్ వ్యవస్థ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటున్నట్లు జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా గండేపల్లి మండలం తాళ్లూరు 16వ నెంబర్ రహదారి పై ఉన్న ఒక దాబా హోటల్ వద్ద యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం బిగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం ద్వారా పార్కింగ్ పరిమితికి మించి చేసిన ఎడల సైరన్ మ్రోగుతూనే ఉంటుందని తద్వారా వాహన చోదకులు తగు జాగ్రత్తలు తీసుకుని అనుమతులు లేని ప్రదేశాలలో వాహనాలను నిలుపుదల చేయడం తగ్గుతుందన్నారు.యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం విజయవాడకు చెందిన కేవై సొల్యూషన్స్ వారి ద్వారా సాఫ్ట్వేర్ డెవలప్ చేయించి మొదటిగా ప్రయోగాత్మకంగా గండేపల్లి మండలం తాళ్లూరు జాతీయ రహదారిపై ఒక హోటల్ వద్ద నిర్మించడం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని పని విధానాన్ని బట్టి జాతీయ రహదారి వెంబడి దాబా హోటల్లో వద్ద ఈ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# రమణయ్యపేటలో శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద భారీ అన్నదానం

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం కిర్లంపూడి రమణయ్య పేట లో నేదూరి చంద్రరావు ఇంటి ఆవరణలో వెంచేసి యున్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద బుధవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నేదూరి లక్ష్మణ రావు చినబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు.. ముందు గా ఆలయ కమిటీ వారు రమేష్ గారికి సాధర స్వాగత పలికారు. ఈ సందర్భంగా అమ్మవారి ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమం లో ఎల్లపు దొరబాబు, కిర్లంపూడి మండలం ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్, చిక్కాల కల్యాణ్ భగవాన్, నాగబోయిన శివ, మాదారపు వీరబాబు, అలుమిల్లి నాగు, రేవూరి శ్రీను, గోకేడ రమణ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ వచ్చేవరకు ధర్నా ఆగదు

## రెండో రోజు మత్స్యకారుల ఆందోళన

## సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రస్థాయి చేస్తాం

ప్రజా భూమి యు. కొత్తపల్లి



పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సార్ వచ్చేవరకు ధర్నాను ఆపేది లేదని మత్స్యకారుల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రస్థాయి చేస్తామని మత్స్యకారులు తెలిపారు. సముద్ర తీరంలో దివీస్, అరబిందో ఇతర పరిశ్రమల ద్వారా వస్తున్న కలుషిత జలాలను సముద్ర తీరంలో కి వదలడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని చేపట్టిన మత్స్యకారుల ధర్నా బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది ఉప్పాడ, మూలపేట, కోనపాపేట ప్రధాన రహదారిలో మత్స్యకారులు వేలాదిగా కుటుంబ సభ్యులతో పాల్గొని ధర్నాను నిర్వహిస్తున్నారు జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు పెద్ద గాడి మొగ్గ గ్రామంలో రిలయన్స్ వారు రేషన్ కార్డు ఉన్న మత్స్యారుడుకు 11,500 ప్రతినెల అందిస్తున్నారని ఆ తరహా లోనే ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుడుకు 50 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందివ్వాలని తెలుపుతున్నారు. నేరుగా పవన్ కళ్యాణ్ హాజరై మత్స్యకారుల సమస్యను పరిష్కరించాలని తెలుపుతున్నారు

**సమస్యలు పరిష్కరిస్తాం**

మత్స్యకారులు సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సాగిలి షన్మోహన్ పోలీస్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు సమస్య డిప్యూటీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లిందని మత్స్యకారులు పెద్దలను కమిటీగా నియమించి అధికారులతో కలిసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు, పవన్ కళ్యాణ్ కి అస్వస్థతకు గురి కావడంతో రాలేకపోతున్నట్లు తెలిపారని సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు ఆలోచించి మత్స్యకారులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపినట్లు జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు సూచించి ఆందోళన విరమించాలని తెలిపారు. దీంతో మత్స్యకారులు తక్షణమే సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ధర్నాను ఆపేది లేదని ఏకకంఠంతో మత్స్యకారులు తెలపడంతో జిల్లా అధికారులు తిరిగి వెళ్లిపోయారు

**బీచ్ రోడ్డు రాకపోకలు బంద్**

ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డులో రాకపోకలను మత్స్యకారులు నిలుపుదల చేశారు. కోనపాపేట నుండి ఉప్పాడ వరకు రాకపోకలు నిలుపుదల చేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లకుండా రాళ్లు,కర్రలతో అడ్డుపెట్టడంతో బీచ్ రోడ్డు గుండా వస్తున్న వాహనదారులు వెనుతిరిగి వెళ్లే పరిస్థితి నెలకొంటుంది

**మత్స్యకారుల ప్రధాన డిమాండ్లు**

ఉప్పాడ, మూలపేట, కొనపపేట, అమీనాబాద్ తదితర తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు పలు డిమాండ్లు తెలుపుతున్నారు కాలుష్య కారక పరిశ్రమలను తొలగించడంతోపాటు అలల తాకిడికి గృహాలు కోల్పోతున్నామని నివారించేందుకు తక్షణమే గట్టు నిర్మించే పనులు చేపట్టాలని తెలిపారు. అమీనాబాద్ పరిసర ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్ గట్టు వల్ల బోట్లు ఢీకొనడంతో ఇప్పటికే సుమారు పదిమంది పైన మృతి చెందారని తెలిపారు చెందినవారికి ఎప్పటికీ నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించలేదని పేర్కొన్నారు. కలుషిత జలాల ద్వారా నష్టపోతున్న మత్స్యకారులకు ప్రతి నెల రేషన్ కార్డు ద్వారా ఆర్థిక సహాయం చేయాలని కోరారు లేనిపక్షంలో ధర్నాను ఆపేది లేదని తెలిపారు.

# ప్రపంచ టాప్ 2% శాస్త్రవేత్తల జాబితా 2025లో 5గురు ఆదిత్య యూనివర్శిటీ ప్రొఫెసర్లు

ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీ లోప్రపంచ టాప్ 2% శాస్త్రవేత్తల జాబితా 2025 లో ఐదుగురు ఆదిత్య యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఎంపిక అయినట్లు సగర్వంగా తెలియజేస్తున్నాం అని ప్రో.ఛాన్సలర్ డా. ఎస్. సతీష్ రెడ్డి తెలిపారు. తన యూనివర్సిటీ కి చెందిన ఐదుగురుఅధ్యాపకులు ప్రతిష్టాత్మక ఎల్సేవియర్ మరియు స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీ తయారు చేసిన "ప్రపంచంలోని టాప్ 2% శాస్త్రవేత్తల జాబితా 2025" లో చోటు దక్కించుకున్నారు అని ఈ గౌరవాన్ని అందుకున్న అధ్యాపకులు డా. ఎలుమలై పి.వి., ప్రొఫెసర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం డా. మహేష్ కుమార్ సింగ్, ప్రొఫెసర్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం డా. బెల్లం రామ్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ & హెడ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం డా. సుబ్రహ్మణ్య రంజిత్ పసుపులేటి, ప్రొఫెసర్ & డీన్ (ఇంటర్నేషనల్ రిలేషన్స్), మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం డా. తాతబాబు అద్దేపల్లి, అసోసియేట్ ప్రొఫెసర్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఈ విజయంతో ఆదిత్య యూనివర్సిటీ మరొక మైలురాయిని అందుకుంది. 2024 లో ముగ్గురు అధ్యాపకులు ఈ జాబితాలో చోటు దక్కించుకోగా, 2025 లో ఐదుగురు ఉండటం ద్వారా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయిలో తన పరిశోధన వైభవాన్ని చాటుతోంది అని డా. ఎస్. సతీష్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.బి. శ్రీనివాస్ మరియు ఇతర విశ్వవిద్యాలయ అధికారులు ఈ గౌరవాన్ని అందుకున్న అధ్యాపకులను అభినందిస్తూ, ఇటువంటి విజయాలు ఆదిత్య యూనివర్సిటీ అగ్రగామి పరిశోధన మరియు ఉన్నత విద్యా కేంద్రంగా నిలిచేందుకు మరింత బలపరుస్తాయి అని పేర్కొన్నారు.

# సిరిపురం నూకాలమ్మ దేవతకు మైక్ సెట్ ను వితరణగా ఇచ్చిన కాకినాడ జిల్లా పూర్వ బిజెపి అధ్యక్షుడు చెరుకూరి రాంకుమార్...

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం రూరల్ మండలం సిరిపురం గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ తల్లి దేవాలయాని కి కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ వితరణ తో నూకాలమ్మ తల్లి దేవస్థానానికి మైక్ సెట్ ని బుధవారం బహూకరించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ సిరిపురం గ్రామ దేవత అయిన నూకాలమ్మ తల్లికి మైక్ సెట్ కొని ఇచ్చే భాగ్యాన్ని తనకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ మైక్ సెట్ ని నూకాలమ్మ తల్లి దేవాలయ కమిటీ సద్వినియోగం చేసుకోవాలని చెరుకూరి రామ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికికాకినాడ జిల్లా పూర్వ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు జిల్లా బీజేపీ పూర్వ కార్యదర్శి కొల్ల శ్రీనివాస్ , ఏలేశ్వరం రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు నీలి సురేష్,జిల్లా బీజేపీ యువ మోర్చ నాయకులు బాలేపల్లి చక్రి , జిల్లా బీజేపీ ఆర్యవైశ్య నాయకులు వెలుగుల హరే రామ్ నూకాలమ్మ తల్లి ఆలయ కన్వీనర్ అనపర్తి భాను , బీజేపీ నాయకులు ధనేకుల వీర భద్రరావ్, వార్డు మెంబర్ చిక్కాల నాని, గ్రామ పెద్దలు తిబిరిసెట్టి సూర్యనారాయణ, కేసరియా హిందూ వాహిని మండల అధ్యక్షులు శిష్ల సుబ్బు , సంగన ప్రభుజీ , అనపర్తి దుర్గా ప్రసాద్ మరియు ఆలయ కమిటీ పెద్దల చేతుల మీదుగా తదితరుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించియున్నారు

# ఏ పి ఆర్ డి సి డైరెక్టర్ వెన్నా శివని సన్మానించిన అన్నవరం తెలుగుదేశం పార్టీ నాయకులు

ప్రజా భూమి శంఖవరం



పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే వారికి పదవులు వాటంతటవే వస్తాయనడానికి వెన్నా శివనే ఒక ఉదాహరణ అని అన్నవరం గ్రామ టిడిపి నాయకులు అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సహకారంతో శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన వెన్నా శివ ఇటీవల రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా ఆయనని కత్తిపూడి టిడిపి కార్యాలయం లో అన్నవరం గ్రామం టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రస్తుత టివిర్నియుక్త ఉపాధ్యక్షుడిగా,క్లస్టర్ ఇంఛార్జిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఒకే పార్టీలో ఉంటూ పార్టీ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిన వెన్నా శివ భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని అన్నవరం గ్రామ టిడిపి నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు,టౌన్ మాజీ ప్రెసిడెంట్ వీర్ల సూరిబాబు,ప్రత్తిపాడు కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు,జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు పలివెల సతీష్,మాజీ ఎంపీటీసీ మద్దు వీరబాబు,మాజీ వైస్ ఎంపీపీ బందారు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి



ప్రజా భూమి యు.కొత్తపల్లి

మత్స్యకారుల వేట తీవ్ర ప్రభావం చూపుతున్న కాలుష్య పరిశ్రమలపై చర్యలు తీసుకొని మత్స్య సంపద కాపాడాలని మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు యు సత్యనారాయణ డిమాండ్ చేశారు బుధవారం రెండవ రోజు మత్స్యకారులు చేపట్టిన ధర్నాకు మద్దతు తెలిపి ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. ఉప్పాడ, కొనపపేట, అమీనాబాద్ తదితర మత్స్యకార గ్రామాలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మత్స్యకార సంఘం, సిపిఎం పార్టీ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం రాజశేఖర్ మాట్లాడుతూ గతంలో టీవీస్ పరిశ్రమ వ్యతిరేక పోరాటంలో ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం ముందుండి పోరాడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు

# ఎరువుల షాపుల్లో తనిఖీలు



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో శ్రీదేవి ఎంటర్ప్రైజెస్, శ్రీ గణేష్ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మరియు ప్రాథమిక సహకార సంఘం మల్లేపల్లి సొసైటీలో సహాయ వ్యవసాయ సంచాలకులు జగ్గంపేట జి శ్రీనివాస్ మరియు మండల వ్యవసాయ అధికారి జె లక్ష్మి ఎరువులు షాపు లో తనిఖీ నిర్వహించి అందులో ఉన్న ఎరువులు మరియు పురుగు మందులు యొక్క వివరాలు షాపు నందు తనిఖీ చేసి మరియు అందులో ఉన్న ప్రొడక్స్ ఉన్న నాణ్యత పరీక్ష కోసం నాలుగు శాంపిల్స్ తీయడం జరిగింది . షాప్ నందు మిగతా పురుగు మందులు యొక్క స్టాక్ వివరాలను అవి సక్రమంగా ఉన్నాయో లేదో తెలుసుకోవడం , అంతేకాక వీరిని పరిమితులేని పురుగుమందులను అమ్మిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి శ్రీనివాస్ సహాయ సంచాలకులు జగ్గంపేట వారు, మండల వ్యవసాయ అధికారిని జె లక్ష్మి , సొసైటీ ప్రెసిడెంట్ డి శ్రీను, ఏఈఓ చంద్రమౌళి పాల్గొన్నారు.

# రాష్ట్ర అసెంబ్లీలోగిరిజనుల సమస్యలపై ప్రస్తావించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభకు కృతజ్ఞతలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు నియోజకవర్గంలోని 59 గిరిజన గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు గిరిజన ప్రజల తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపు కుంటున్నామని కాకినాడ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి అన్నవరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు శంఖవరం, రౌతులపూడి మండలాల్లో ఉన్న సుమారు 59 గిరిజన గ్రామాలను ఐటిడీపి పరిధిలో చేర్చమని ఎంతోమంది నాయకులకు ఎన్నో సంవత్సరాల నుండి విన్నవించుకున్నా ఎవరు తమ గోడు కనీసం పట్టించుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యేగా ఎన్నికైన వరుపుల సత్యప్రభ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి మీ తరఫున అసెంబ్లీలో గిరిజన సమస్యలపై మీ గళం విప్పుతానని ఆమె మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం గిరిజనులకు పెద్దమల్లాపురం మండలంగా ఏర్పాటు చేసి ఐటిడిఏలో కలపాలని ఆమె అసెంబ్లీలో మాట్లాడడం మా గిరిజనులకు సంతోషం కల్పించిందని గుమ్మడి అన్నవరం తెలిపారు . ఇందుకు ఎమ్మెల్యే సత్య ప్రభ కు తామంతా రుణపడి ఉన్నామని కృతజ్ఞతా పూర్వకంగా వెల్లడించారు.

# మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజాభూమి ప్రతినిధి. జగ్గంపేట.

పాలకొల్లులో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై పెండ్లి కుమార్తె శ్రీ జను ఆశీర్వదించి దీవెనలు అందించారు. ఆయన వెంట రాజమండ్రి కి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గన్ని కృష్ణ మంత్రి వివాహానికి హాజరయ్యారు.

# ధర్నా విరమించిన మత్స్యకారులు

ప్రజా భూమి యు. కొత్తపల్లి

సముద్రంలో కలుస్తున్న కాలుష్య జలాలను నివారించాలని మత్స్యకారులు చేపట్టిన ధర్నా బుధవారం సాయంత్రం విరమించినట్లు ప్రకటించారు. కొత్తపల్లి తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో మత్స్యకార పెద్దలతో సమావేశం నిర్వహించారు అధికారులు హామీ ఇవ్వడంతో వచ్చే నెల రెండో తేదీ నుండి పదవ తేదీ వరకు సమయం ఇస్తున్నట్లు మత్స్యకారులు ప్రకటించారు దీంతో తాతకాలను ధర్నా తెలుపుదల చేస్తున్నట్లు తెలిపారు

## నేడు స్వచ్ఛతాహి సేవ-హాజరుకానున్న కలెక్టర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన "స్వచ్ఛ తాహి సేవ -2025"లో భాగంగా "ఏక్ దిన్ – ఏక్ గంటా ఏక్ సాత్ " కార్యక్రమం గురువారం హిందూపురం పట్టణంలో ఉన్న హౌసింగ్ బోర్డు పార్క్ లో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ హాజరుతున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 7. 30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. "ఏక్ దిన్ – ఏక్ గంటా – ఏక్ సాత్ " కార్యక్రమానికి పట్టణ ప్రజలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్.సి.సి. క్యారెట్ల తో పాటు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు స్వచ్ఛత కోసం గంట పాటు జరిగే శ్రమదానంలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.

## వైయస్ జగన్ ను కలిసిన దీపిక

### -పార్టీ బలోపేతంపై సూచనలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం హిందూపురం నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి కలిశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశాలలో పాల్గొన్న హిందూపురం వై.ఎస్.ఆర్.సి.పి. నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి అధినేతతో కలిసి పలు అంశాలపై చర్చించారు. అధినేత నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, ప్రజా వ్యతిరేక విధానాలపై చేపడుతున్న కార్యక్రమాలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా దీపిక పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై అధినేతకు వివరించారు. అనంతరం అందరిని కలుపుకొని వైకాపా బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అధినేత జగన్మోహన్ రెడ్డి సూచించారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు...జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థులు



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

గత నెల9వ తేదీన ధర్మవరం ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో జీవనజ్యోతి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్. చరణ్,ఎనిమిదో తరగతి చదువుతున్న ఎస్. విక్కీ,ఆర్.వరుణ్ ఉత్తమ ప్రతిభను చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెడ్ మిస్ సిస్టర్ సుజాత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎంపికైన విద్యార్థులు ఈనెల 25,26 వ తేదీలలో కర్నూల్ జిల్లా లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెడ్మాస్టర్స్,సిస్టర్ సుజాత, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తోటి విద్యార్థులు వినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అన్నపూర్ణేశ్వరిగా లేపాక్షి దుర్గాదేవి



ప్రజాభూమి, లేపాక్షి

శిల్పకళా రామంగా పేరుగాంచిన వీరభద్రాలయంలో వెలసిన దుర్గాదేవి బుధవారం భక్తులకు అన్నపూర్ణేశ్వరిగా దర్శనమిచ్చింది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని అన్నపూర్ణేశ్వరి దేవిగా ఆలయ ప్రధాన అర్చకులు తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ , లేపాక్షి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఓ ప్రత్యేకతను సంతరించుచున్నాయన్నారు. శిల్పకళా రామంగా ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయానికి శరన్నవరాత్రి ఉత్సవాలను తిలకి ఎందుకు ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి వేలాదిగా పర్యాటకులు తరలివస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో ఈవో నరసింహమూర్తితో పాటు భక్తులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో చికెన్ షాపును మూసి వేయించండి

### ఎమ్మెల్యే పి ఏ వీరయ్య కు స్థానికుల వినతి



ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో ప్రధాన రహదారికి అనుకొని, చర్చి రోడ్డుకు వెళ్లే రహదారిలో ఉన్న చికెన్ షాప్ ను వెంటనే మూసి వేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు ఎమ్మెల్యే అధికారిక పిఎ వీరయ్యకు విన్నవించారు. ఈ చికెన్ షాప్ నుండి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. రాత్రి సమయాల్లో ఈ ప్రాంతమంతా దుర్వాసనతో నిండిపోతుంది అన్నారు. గతంలో ఈ ప్రదేశంలోనే ఆర్డిటి ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్ఓ ప్లాంట్ ను పునః ప్రారంభించి చికెన్ షాప్ ను తొలగించాలని వీరయ్యను కోరారు. ఈ విషయంపై విచారణ జరిపి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని వీరయ్య తో పాటు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ అభిలాష్, టిడిపి నాయకులు సూర్య ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## రూ. 1.51 కోట్లతో హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్ మెంట్

### -రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవితతో కలిసి సమీక్షించిన ఎమ్మెల్యే బాలకృష్ణ
### -ఎస్సీడీపీతో 292 మంది నేతన్నలకు లబ్ధి
### -ఆధునికతకు అనుగుణంగా చేనేత దుస్తుల తయారీ
### -పట్టు సాగు పెంచేలా రైతులకు అవగాహన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనున్నమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు.

### పట్టు సాగు పెంచేలా చర్యలు

సిల్క్ చీరల తయారీలో పట్టు ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ చీరల తయారీలో అవసరమైన పట్టు రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు సాగు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరికల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్





పట్టణంలోని సప్తగిరి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. సప్తగిరి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. మంజునాథ్ సప్తగిరి కళాశాలల పరిపాలన అధికారి బి.గంగిరెడ్డి, ఎన్ఎస్ఎస్ పిఒ జి. ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ 1969 సెప్టెంబర్ 24వ తేదీన మహాత్మా గాంధీ శత జయంతి సందర్భంగా అప్పటి విద్యా శాఖ మంత్రి డాక్టర్ వి.కే.ఆర్.వి రావు ఆధ్వర్యంలో ఆవిర్భవించడం జరిగిందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సమాజానికి సేవ చేయాలని సూచించారు. తెలియజేయడం జరిగింది అదేవిధంగా సామాజిక సేవల వల్ల సంక్షేమ అంతర్గత భావాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ ఏడాది 'నా భారతదేశం కొరకు యువత' అనే సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేయండి

### -దర్గా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పిలుపు

ప్రజాభూమి, హిందూపురం టౌన్





హిందూపురం పట్టణ సమీపంలో ఉన్న లేపాక్షి మండలం నాగేపల్లి వద్ద వెలసిన హజరత్ వీర్ భక్తర్ వలి ఉరుసు మహోత్సవా లు అక్టోబర్ 4, 5,వ6 వతేదీలలో మూడు రోజుల పాటు జరుగుతాయని, కుల మతాలకు అతీతంగా జరిగే ఈ ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని దర్గా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మక్తియర్, శ్రీనివాస్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఉత్సవంలో భాగంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున తోపాటు ఇతర పట్టణ ప్రముఖులతో పాటు అధికారులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగేపల్లి వద్ద వెలసిన హజరత్ పీర్ భక్తర్ వలి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా 4వ తేదీ శనివారం రాత్రి నూరని సందల్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆదివారం గంధోత్సవ ఉంటుందన్నారు. సోమవారం రాత్రి హుబ్లికి చెందిన షాబాజ్ ధరాజ్, టుంకూరుకు చెందిన అర్షియా నాజ్ లచే ఖవ్వాలి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఈ ప్రాంత ప్రజలతో పాటు కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తు లందరికీ అవసరమైన ఏర్పాట్లను చేశామన్నారు. కుల మతాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు కలీం, షరీఫ్, జబీ, మహబూబ్ భాషాతో పాటు అహలే సున్నతుల్ జమా త్ అధ్యక్షులు మహబూబ్ దౌలా, కోశాధికారి షబ్బీర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జయప్ప



ప్రజా భూమి,లేపాక్షి

లేపాక్షి కి చెందిన సీనియర్ టిడిపి నాయకులు, మండల టిడిపి కోఆర్డినేటర్ ఈడిగ జయప్ప కు ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ గా రాష్ట్ర అధిష్టానం ఎంపిక చేసింది. బుధవారం రాష్ట్ర పర్యాటక శాఖ కార్యాలయంలో జయప్ప డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర టూరిజం శాఖ అభివృద్ధికి ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో పర్యాటకశాఖ చైర్మన్ బాలాజీ తో కలసి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో టూరిజం శాఖ ఎస్ఈ ఈశ్వరయ్య,మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్,గోవిందు, డిష్ మంజు, నారాయణ,టూరిజం శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర కాలనీలో ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు

### -ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో శ్రీకంఠపురం 9 వార్డుకి సంబంధించి పులమతి రోడ్ బసవేశ్వర కాలనీలో విద్యుత్ శాఖ అధికారులు రెండు నూతన ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశారు. కాలనీ ఏర్పడి ఇప్పటికే 10 సంవత్సరాలు కాగా ఇప్పటివరకు సంబంధిత కాలనీకు విద్యుత్ సౌకర్యం లేదు. ఈ నేపథ్యంలో స్థానిక వార్డు కౌన్సిలర్ దుర్గ మంజుల, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చైర్మన్ విద్యుత్ సౌకర్యం లేకుండా బసవేశ్వర కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తో చర్చించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు బసవేశ్వర కాలనీలో 25 కె .వి. సామర్థ్యం కలిగిన రెండు నూతన ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. కాలనీ ఏర్పడ్డ పదేళ్ల అనంతరం విద్యుత్ సౌకర్యం కల్పించడం పట్ల కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం సంబంధిత ట్రాన్స్ ఫార్మర్ల ను చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దుర్గా నవీన్, మహేష్, చింటూ, దుర్గా నాని, మూర్తి, శ్రీరామప్ప తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములపై సీసీఎల్ఏ సి ఎస్ సమీక్ష

ప్రజాభూమి, అనంతపురము



విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి బుధవారం ప్రభుత్వ భూములపై పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీసీఎల్ఏ అండ్ స్పెషల్ సిఎస్ జయలక్ష్మి సమీక్ష నిర్వహించారు. అనంతపురం, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాడిపత్రి పరిధిలోని తలారి చెరువు, ఆలూరు గ్రామాల పరిధిలో సోలార్ పార్కుకి సంబంధించి 26.48 ఎకరాల భూమిని పరిశీలన చేసి త్వరితగతిన ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణ డీలర్లకు అధునాతన ఈ-పాస్ మిషన్లు

### - 1,645 దుకాణాలకు ఇస్తున్నామన్న జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

ప్రజాభూమి, అనంతపురము



జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు పాత ఈ-పాస్ మిషన్ల స్థానంలో అధునాతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ చేయడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్ లో ఆత్మకూరు, కూడేరు, గార్లదిన్నె మండలాలకు సంబంధించిన చౌక ధరల దుకాణ డీలర్లకు కొత్త ఈ పాస్ మిషన్లను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఆండ్రాయిడ్ మైక్రో కంట్రోలర్ ఆధారిత, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ గుర్తింపు, టచ్ స్క్రీన్ ఇంటర్ ఫేస్ డేటా ప్రాసెసింగ్ కలిగిన ఈ క్రొత్త ఈ-పాస్ మిషన్ల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, ఖచ్చితమైన సేవలు, ప్రతి లావాదేవీ రియల్ టైంలో నమోదు అవుతుందని అన్నారు. జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు ఈ క్రొత్త ఈ-పాస్ మిషన్లు 27వ తేదీలోగా అందజేసి అందుకు సంబంధించిన శిక్షణను అందరు డీలర్లకు ఇవ్వాలని విజన్ టెక్ ఇంజినీర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే పిఏ వీరయ్య



ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అధికారిక పిఏ వీరయ్య బుధవారం ప్రారంభించారు. తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ లో డీలర్ చంద్రన్న స్టోర్ పరిధిలోని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా14,185 రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యుల్లో ఒకరి వేలిముద్ర తీసుకొని రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ అభిలాష్, బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, జనసేన కన్వీనర్ బాలాజీ, టిడిపి నాయకులు సూర్య ప్రకాష్, ఈడిగ రమేష్, షేక్షావలి, డైరీ శ్రీరామప్ప, బ్యాంకు నాగరాజు,, ఎన్.బి.కె మూర్తి,హోటల్ బసవరాజు, అంగడి అంజి, మూర్తి, డీలర్లు షుకూర్,చంద్రమౌళి, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలయ్యను సత్కరించిన రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్

ప్రజాభూమి, లేపాక్షి



లేపాక్షి కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మండల టిడిపి కోఆర్డినేటర్, రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ ఈడిగ జయప్ప బుధవారం హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను శాలువా, పుష్ప గుచ్ఛాలను అందజేసి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ,రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ గా శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని జయప్పకు సూచించారు అనంతరం జయప్ప మాట్లాడుతూ, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సహకారంతో టూరిజం శాఖ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు ఆయన వెంట మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## జాతీయ అవార్డు పొందిన డిజైనర్ జూజారే నాగరాజ్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ జుజారే నాగరాజు దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం జాతీయ అవార్డును రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ,7 ఆగష్టు 2025 (జాతీయ చేనేత దినోత్సవం) రోజున,ధర్మవరం పట్టణమునకు చెందిన జూజారే నాగరాజు చేనేత డిజైన్ డెవలప్మెంట్ నందు జాతీయ అవార్డును,కేంద్ర మంత్రుల ద్వారా న్యూ ఢిల్లీ లోని భారత్ మండపం నందు అవార్డు అందుకున్నారు. కానీ ఈ అవార్డును రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూ చేతుల మీదుగా అందుకోవాల్సి వుంది అని, ఆరోజున రాష్ట్రపతి ముఖ్యమైన కార్యక్రమం ఉండటం వలన అవార్డుల సమావేశానికి హాజరుకాలేక పోయినారు అని తెలిపారు. తరువాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో అవార్డులు అందుకున్నవారికి రాష్ట్రపతి కలిసే అవకాశం కల్పించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఇందులో



భాగంగా 24 సెప్టెంబర్ 2025 న దేశావ్యాప్తంగా జాతీయ అవార్డులు అందుకున్న 24 మందిని రాష్ట్రపతి భవన్ లోనికి విందుకు ఆహ్వానించారు అని,భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి మూర్మూ తో సమావేశం ఏర్పాటు చేసి, రాష్ట్రపతి భవన్, అమృత్ గార్డెన్ యొక్క విశేషాలను ప్రత్యేకమైన గైడ్ ద్వారా ఒకరోజు మొత్తం అవార్డు పొందినవారికి విశధికరించారు అని తెలిపారు.ఈ అవార్డు చేనేత పరిశ్రమకు,చేనేత కార్మికులకు, ధర్మవరం పట్టణమునకు దక్కుతుందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

గురువారం, 25 సెప్టెంబర్, 2025


## మఠాధిపతులను కలిసిన పులివెందుల నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

దేవి శరన్నవరాత్రుల సందర్భంగా జగద్గురు శ్రీమద్వి రాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం, జగన్మాత శ్రీ ఈశ్వరీ అమ్మవారి మఠంను పులివెం దుల వాస్తవ్యులు కొమెర హరినాథ్ ,బిజెపి లక్ష్మయ్య , పులివెందుల టౌన్ గ్రూప్ ఎండోమెంట్ టెంపుల్ మెంబర్ పొట్టి పాటి మాధవాచార్యులు స్వామివారిని బుధవారం దర్శించుకుని తీర్థప్రసా దాలు అందుకున్నారు. అనంతరం మఠం మఠాధిపతులను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను దుశ్యాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మఠాధిపతులు వారిని దుశ్శాలవాలతో సత్కరించి వారిని ఆశీర్వదించారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో మాలే గంగమ్మ దేవాలయం లో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు బుధవారం ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రారంభించారు. మూడవ రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతా రంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నా రు.

## అంగీకార్-2025 పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాల య సమీపంలో ఉన్న మెప్మా కార్యాలయంలో అంగీకార్-2025 పోస్టర్ ను మున్సిపల్ కమిషనర్ రాముడు హౌసింగ్ , మెప్మా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగీకార్ అనేది ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకంపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ఉద్దేశించిన కార్యక్రమమని తెలిపారు.ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ హౌసింగ్ రామసూరెడ్డి,సి ఎల్ టి సి రామచంద్రా రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ లు రామాంజనేయులు, మధు, వీరయ్య , ఆర్పీలు పాల్గొన్నారు.

## సమాజ హితమే జాతీయ సేవా పథక లక్ష్యం
### - ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె




సమాజ హితమే జాతీయ సేవా పథకం ప్రధాన లక్ష్యమని స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర అన్నారు. బుధవారం కళాశాలలో 57వ జాతీయ సేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రమశిక్షణ, సేవా తత్వాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే దేశ సమగ్రత, ఔనత్యానికీ ప్రతిగా నిలవాలని ఆకాంక్షించారు. ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి దినోత్సవ విశిష్టత, సేవలపై మార్గనిర్దేశం చేశారు. డా.మల్లేశ్వరమ్మ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల వైఎఆర్సీ కోఆర్డినేటర్ సుధాకర్, అధ్యాపకులు నాగలక్ష్మిదేవి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో వాసవీ మాత శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఒంటిమిట్టలో ఘనంగా జరుగుతున్నాయి. నవరాత్రుల మూడవ రోజు సందర్భంగా అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు మంగళమయమైన దర్శనాన్ని ప్రసాదించారు. సంపూర్ణ శాంతి, అన్నదానం, సమృద్ధికి చిహ్నంగా పరిగణించబడే అన్నపూర్ణాదేవి రూపంలో వాసవీ మాత దర్శనానంతరం భక్తులు అభినందనలతో నిండిపోయారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ సభ్యులు మరియు సేవాదారులు భక్తులకు సహకరించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. రాత్రి 9 గంటలకు మంత్రపుష్పం, అనంతరం దశహారతలతో మంగళహారతి వైభవంగా నిర్వహించబడింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిపారు ప్రతి రోజు అమ్మవారు భిన్న అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తుండగా, స్థానికులే కాదు, పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతూ అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు అలయ కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ, "నవరాత్రుల ప్రతి రోజు విశేష పూజలు, హారతులు, అలంకారాలు జరుగుతాయి. భక్తులకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేపట్టాం. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నాం," అని తెలిపారు.

## కూటమి ప్రభుత్వండ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనేఅమలు చేయాలి
### హెవీ డ్రైవర్ల పలు సమస్యలపై కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన జిల్లా ఇన్చార్జ్ హరిబాబు

ప్రజాభూమి,పులివెందుల



కూటమి ప్రభుత్వం డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, జయహో రథసారథి కడప జిల్లా ఇన్చార్జ్ కంబటి హరిబాబు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని వేముల మండలం వైకాపా కన్వీనర్ నాగెళ్ల సాంబశివారెడ్డిని ఆయన నివాసంలో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంఅధికారం కోసం రవాణా కార్మికుల కు మోసపూరిత హామీలు ఇవ్వడం జరిగిందన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చు కోకపోతే రాబోయే రోజులలో రాష్ట్రవ్యా ప్తంగా నిరసన కార్యక్రమాలుచేపట్టడం జరుగుతుం దని ఆయన అన్నారు. తమకు మేనిఫెస్టో లో పొందుపరిచినటువంటి హామీలలో ఈ అంశా లు ఉన్నాయి.అందులో ఒకటి డ్రైవర్ సాధికార సంస్థ పెట్టి,ప్రమాద బీమా హెల్త్ ఇన్సూరెన్స్,విద్యా రుణాలు వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తామనీ,రెండవది ప్రతి డ్రైవర్ ను ఓనర్ చేసే విధంగా 4 లక్షల రూపాయలు సబ్సిడీ ఇచ్చి,5 శాతంతో మంజూరు చేస్తామన్నారు,ఇక మూడవ హామీ బ్యాడ్జి కలిగిన ప్రతి ఆటో డ్రైవర్,టాక్సీ డ్రైవర్ తోపాటు హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి ఒక్కరికి సంవత్సరానికి రూ. 15000/- ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి మీరు కేవలం సొంత ఆటో కలిగిన డ్రైవర్లకు మాత్రమే15 వేల రూపాయ లను ఇస్తామని ప్రకటించడం కూటమి మోసాలకు ఇది ఒక నిదర్శనం అన్నారు.అంతేకాకుండా చంద్రన్న బీమా మరలా తీసుకొచ్చి 10 లక్షల ప్రమాదమ బీమా అందిస్తామనీ ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా కార్మికు లకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకుండా రవాణా రంగ కార్మికులను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారు. వాహనాల కొనుక్కునే ఆర్థిక స్తోమత లేక లైసెన్స్ ఆధారంగా డ్రైవింగ్ చేస్తున్నామని డ్రైవర్లను కూడా ప్రభుత్వం గుర్తించాలని నిరసనలు తెలియజేస్తూ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డ్రైవర్ల తరఫున ఈ నెల 22వ తేదీ అనగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోని కలెక్ట ర్లకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.ఇకనైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అలా కాని పక్షంలో జయహో రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు,ర్యాలీ లతో పాటు రాష్ట్ర బంద్ లకుకూడా పిలుపునివ్వ డం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీని కోరారు.

## దొంగ ఓట్లు తొలగించడంలో ఈసీ నిర్లక్ష్య వైఖరి వీడాలి
### కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



దొంగ ఓట్లు తొలగించడంలో ఈసీ నిర్లక్ష్యం వైఖరి విడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి హెచ్చరించారు. బుధవారం బద్వేల్ నియోజకవర్గం లోని కాసినాయన మండలం నరసాపురం గ్రామంలో నీ ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త నిరసనలో భాగంగా బద్వేల్ నియోజకవర్గం కాశి నాయన మండల అధ్యక్షుడు పుల్లారు పెద్ద ఖాజావలి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితా విషయంలో అనేక అవకతవకలు సృష్టించి ఓకే ఇంట్లో అనేక ఓట్లు సృష్టించి అదే విధంగా మరణించిన వారికి కూడా ఓట్లు సృష్టించి రకరకాలుగా ఓటర్ల నమోదు ప్రక్రియలో అవకతవకలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని దీనిపైన కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టిందని ఆమె అన్నారు కార్యక్రమం చేస్తూ ఉండగా నరసాపురం గ్రామంలోని ప్రజలు ఓబులాపురం నుండి వరికుంట్ల వరకు రోడ్డు దీనమైన స్థితిలో ఉన్నది దీనిపైన కలెక్టర్ తో మాట్లాడి మాకు న్యాయం చేయమని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతిని అడగగా అందుకు ఆమె స్పందించి వెంటనే కలెక్టర్ కి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేంతవరకు పోరాడుతానని హామీ ఇచ్చారు అంతేకాకుండా ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్.షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు, నరసాపురంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ సభ్యులు మరియు పోరుమామిళ్ల మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్, బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లారు భాష, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు చిన్న రామిరెడ్డి, కలసపాడు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి , కాశినాయన మండలం నాయకులు సయ్యద్ రఫీ, పాపిరెడ్డిపల్లె నారాయణరెడ్డి, మూలపల్లె భాష, ముజాహిద్ , నాయబ్ రసూల్, జయరాజు, పుల్లయ్య, రాయప్ప, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

ప్రజాభూమి, పులివెందుల



జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ను దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ఆయన చాంబర్ లో మర్యాద పూర్వకంగా బుధవారం కలిసి దుశ్శాలవాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లాలో కొన్నిచోట్ల గుర్తుతెలియని వ్యక్తులు ఏసుప్రభు విగ్రహాలు, పగలగొడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. దళితులపై కూడా దాడులు జరుగుతున్నాయని వాటిని కూడా అరికట్టాలని ఆయనను కోరారు.

## యుఎస్ఓ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో62వ జాతీయ పాఠశాలల పండుగ

ప్రజాభూమి, పులివెందుల




యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఢిల్లీ వారు అఖిలభారత పాఠశాలల పండుగను పులివెందులలోని ఐఎస్టిఏ ఆవరణలో ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఈ కార్యక్రమం లో దాదాపు పది రాష్ట్రాల నుంచి 150 మంది చిన్నారులు వివిధ రకాల లో పోటీలలో పాల్గొనబో తున్నారు అని యూఏఎస్ఓ ట్రెజరర్ విజయ్ కుమార్ నెహ్రా, భాను ప్రకాష్ లు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ యుఎస్ఓ ప్రధాన ఉద్దేశంతో పాటు చిన్నారులు ప్రధాన ఉద్దేశం దేశవ్యాప్తంగా ఉన్న చిన్నారుల్లో విద్యతో పాటు చిన్నారులలో నిగూఢమైన సృజనాత్మకత నైపుణ్యాలను వెలికి తీస్తూ ప్రపంచ వేదిక పైన భారతీయ విద్యార్థులను ఉంచాలనేటటువంటి సంకల్పంతో ఈ కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేదిక ద్వారా చిన్నారులు వారి వారి సంస్కృతి సంప్రదాయాలను భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయతను ఉట్టిపడేలా నాలుగు రోజులు ఇక్కడ కలిసి ఉండబోతున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో మొదటి రోజున అనగా 26వ తేదీ కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , ముగింపు రోజున శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి ,పీజీ కురియన్ యుఎస్ఓ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ శశిభూషణ్ రెడ్డి, బిజెపి అధికారికా రాష్ట్ర అధికారిక ప్రతినిధి అలాగే ఎస్పీ నచకేత్ , అలాగే యుఎస్ఓ సెక్రటరీ జనరల్ శ్రీమతి నినాజైన్, పాల్గొనబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఓ ట్రెజరర్తో పాటు కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## జిల్లా ఎస్పీ ని కలిసిన పాస్టర్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాభూమి, పులివెందుల



జిల్లా ఎస్పీశ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ను బుధవా రం ఆయన కార్యాలయంలోపులివెందుల అలయ న్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు ప్రశాంత్ , ఉపాధ్యక్షులు ఉదయ్ కిరణ్,బ్రదర్ అశోక్,బ్రదర్ డేవిడ్, జాయిం ట్ సెక్రటరీ క్రాంతి కుమార్ లు కలసి ఆయనను దుశాల్వాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో దళితులపై దాడులు ఎక్కువ జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని ఆయనను కోరారు.

## రహదారి మధ్యలో ఇటుకలు ఏంటి అనుకుంటున్నారా ?
### - ఆ కాలనీ వాసులు ఏర్పాటు చేసిన ప్రమాదక సూచిక బోర్డు
### - సారూ ! మ్యాన్ హెూల్ పై మూతను ఏర్పాటు చేయండి

ప్రజాభూమి,పులివెందుల



రహదారి మధ్యలో ఇటుకలు ఏంటి అనుకుంటు న్నారా ? మ్యాన్ హెూల్ పై మూత పగిలిపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రమాదాలు సంభవించకుండా స్థానికులు మ్యాన్ హెూల్ చుట్టూ ఇటుకలను ఏర్పాటు చేశారు. మ్యాన్ హెూల్ కు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు. పట్టణం లోని ధ్యాన్చంద్ క్రీడా మైదానం లో వెళ్లే దారిలో తెల్లవారుజాము నుంచి హాకీ క్రీడాకారులు, వాకింగ్ చేసేందుకు వెళ్లే వాకర్లు, చిన్నారులు, వృద్ధులు, వాకింగ్ కు ఎక్కువమంది వెళ్తుంటారు. అయితే మ్యాన్ హెూల్ మూత పగిలిపోయి ప్రమాదకరంగా ఉండడంతో తెల్లవారుజామున చీకటిలో గ్రౌండ్ కు పోయే వారు ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారు లకు ఎన్ని మార్లు తెలియజేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు మొరపెట్టుకు న్నారు. ప్రమాదం సంభవించక ముందే అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హెూల్ కు మరమ్మత్తు లు చేపట్టి సరిచేయాలని స్థానికులు, ఆ దారి వెంబడి తిరిగే పాదాచారులు, వాహనదారులు కోరుతున్నారు

## ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం ఒక సంజీవిని
### అసోషియేట్ డీన్ డాక్టర్ మాధవ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణ పరిసరాలలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ వ్యవస్థా పక దినోత్సవందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జయమ్మ, ఇంజినీర్ నజ్మా ,స్నేహిత అమృత హస్తం సేవాసమి తి అధ్యక్షులు రాజు ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'రక్తదాన శిబిరాన్ని బుధవారం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ చేతులు మీదుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించా రు.కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం ద్వారా, అవసరంలో ఉన్న ఎంతోమందికి రక్తదానం ఒక సంజీవిని అని అలాగే వారికి పునఃర్జన్మ ఇచ్చి ప్రాణ దాతలు అవుతారని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని, కొత్త రక్తం ఉత్పత్తి అవ్వడానికి సహాయపడుతుందని ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఔత్సాహికులైన కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు 17 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలోప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్.భార్గవ్,కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రదీప్, ఎన్.వి. సుబ్బారెడ్డి, కుమారి. మాధవి, కళాశాల సూపరింటెండెంట్ శివరామిరెడ్డి, పీ.డి డాక్టర్ రాజశేఖర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయంలో ధ్వజస్తంభానికి నూతన ఇత్తడి కవచం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ప్రసిద్ధి గాంచిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం లో ఒక విశేష పరిణామం చోటు చేసుకుంది. ఆలయంలోని ధ్వజస్తంభానికి మరియు పీఠాలకు టీటీడీ అధికారులు బుధవారం నాడు నూతన ఇత్తడి కవచాన్ని ఘనంగా ప్రతిష్ఠించారు గతంలో ఏర్పాటు చేసిన ఇత్తడి కవచాలు కాలక్రమేణా దెబ్బతిని, నశించటంతో, ఆలయ గౌరవాన్ని, భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త ఇత్తడి కవచాలు సిద్ధం చేసి ఆలయంలో అమర్చారు ఈ నేపథ్యంలో, గత నెల 28న కళాకర్షణ పూజలు ఘనంగా నిర్వహించగా, అనంతరం మంగళవారం అంకురార్పణ, వాస్తు హెూమం వంటి శాస్త్రోక్త కార్యక్రమాలు చేపట్టారు. బుధవారం రోజున ప్రత్యేకంగా స్నాపన తిరుమంజనం, శాంతి హెూమం, పూర్ణాహుతి వంటి పవిత్ర హెూమాలు నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమాల్లో టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు, అలాగే స్థానిక భక్తులు, విశేషంగా పాల్గొన్నారు. భక్తులు నూతనంగా మెరవుతున్న ధ్వజస్తంభాన్ని తిలకిస్తూ పుణ్యం పొందారు అలయ అధికారులు తెలిపారు "దేవస్థానంలో అన్ని పుణ్య కార్యక్రమాలు ఆగమ శాస్త్ర ప్రకారమే నిర్వహిస్తున్నాం. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం," అని పేర్కొన్నారు.

## మీనాక్షి దేవి అలంకారంలో అంకాలమ్మ తల్లి

ప్రజాభూమి,పులివెందుల




దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న శ్రీ అంకాలమ్మ దేవి ఆలయంలో మూడవ రోజు అంకాలమ్మ తల్లి మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆస్వీయుజ శుద్ధ తదియ మూడవ రోజు ఉదయాస్తమాన అంకాలమ్మ తల్లికి విశేష పూజల అనంతరం పట్టు వస్త్రాలంకరణ, ధూప,దీప నైవేద్యాలు, మహా మంగళహారతి అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు మూడవ రోజు అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం మీనాక్షి దేవి అలంకారంలో అంకాల మ్మ దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందడం జరుగుతుందని, ప్రతిరోజు అమ్మవారు వివిధ అలంకారంలో భక్తుల కు దర్శనమిస్తుందని, జరగనున్న ఉత్సవాల రోజుల్లో భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాల ను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.టీ.ఏ ముఖ్య కార్యకర్తల సమావేశం

- దసరా కానుకగా మధ్యంతర భృతిని ప్రకటించాలి
- 12వ పిఆర్సి కమిషనర్ ను వెంటనే నియమించాలి
- మహాజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మస్తాన్ మాదిగ చేమూరు
- తిరుపతి జిల్లా అధ్యక్షులు జడ చలపతి

ప్రజా భూమి ప్రతినిధి – చిట్టమూరు



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు దసరా కానుకగా ప్రభుత్వం 35% మద్యంతర భృతిని ప్రకటించాలని, అదేవిధంగా వెంటనే 12వ వేతన సవరణ అమలుకు గాను కమిషనర్ ను, సిబ్బందిని నియమించాలని మహాజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మస్తాన్ మాదిగ చేమూరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే 12వ పిఆర్సి ప్రకటిస్తామని, ఐ.ఆర్ ఇస్తామని, ఉద్యోగుల బకాయిలు అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లిస్తామని చెప్పారని కానీ అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినప్పటికీ ఇప్పటి వరకు ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాల గురించి ఆలోచించలేదని ఇప్పటికే సమయం మించిపోయినందున వెంటనే అన్ని సంఘాలను సమావేశపరచి ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ దసరాకు 12వ వేతన సవరణ కమిషనర్ ను నియమించి నివేదిక వచ్చేలోగా 35% తగ్గకుండా మధ్యంతర భృతిని ప్రకటించి వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ప్రతి పండుగకు ఏదో ఒక తీపి కబురు ప్రభుత్వం చెబుతుందని కళ్ళు కాయలు కాసేలా ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని ఇప్పటికే నాలుగు విడతల కరువు భత్యం బకాయిలుగా ఉన్నాయని ప్రభుత్వ ప్రకటనకై ఎదురుచూస్తున్న ఉద్యోగులకు కనీసం ఈ దసరా పండుగ సందర్భంగా ఒక తీయని తీపి కబురు మధ్యంతర భృతి రూపంలో ఇచ్చి ఉపాధ్యాయుల కుటుం బాలలో ఆనందాన్ని నింపాలని ఆయన కోరారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో గతంలో ఉన్న 25 వేల కోట్ల రూపా యల బకాయిలలో దాదాపు 12 వేల కోట్ల బకాయిలు చెల్లించడం జరిగిందని మిగిలిన బకాయిలను కూడా వెంటనే చెల్లించే విధంగా ఒక కార్యాచరణ రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో పని చేస్తున్న ఎం.టి.ఎస్. టీచర్ లను రెగ్యులర్ చేయాలని అలాగే ఎయిడెడ్ ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పెన్షన్ గత ప్రభుత్వం దుర్మార్గంగా తగ్గించిందని తిరిగి 7% నుండి 10% శాతంకు మరియు 12% శాతం నుండి 15% కు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూడల పెంచలయ్య, నెల్లూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుగ్గినపల్లి.రవి ప్రసాద్, పందల భాస్కర్, తిరు పతి జిల్లా అధ్యక్షులు జడ.చలపతి, పొదలకూరు మండలం ఇంచార్జి దుగ్గినపల్లి రాజ్ కుమార్, ఏపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మరియు తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త గొర్రిపాటి.పీరయ్య తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

## శరవేగంగా తలకోన ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి – యర్రావారిపాలెం



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తలకోన శ్రీ సిద్దేశ్వరి దేవి సమేత సిద్ధేశ్వర స్వామి ఆలయంలో పునర్నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయి. యర్రావారి పాలెం



మండలం నెరబైలు పంచాయతీ పరిధిలో కొండల్లో ఆహ్లాదకర వాతావరణంలో వెలసిన ఈ దేవస్థానం దేశం నలుమూలల నుంచి భక్తులను ఆకర్షిస్తుంటుంది. ఆలయ అభివృద్ధి అవసరాన్ని గుర్తించిన చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని ప్రయత్నాలతో ఈ ప్రతిపాదనను టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరయ్యాయి. ఇది వరకే ఆలయం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని, కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు ప్రత్యేక అతిథులుగా పాల్గొని భూమి పూజలు చేశారు. అనంతరం కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో కోనేరు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సోమునాధరెడ్డి, ఈవో రవీంద్ర రాజు మాట్లాడుతూ..ఆలయ పునర్నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంకల్పించామని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం రహదారి సదుపాయాలు, తాగునీటి వసతులు, ప్రసాదాల కౌంటర్లు, వసతి గృహాలు వంటి ఏర్పాట్లు కూడా చేయనున్నట్లు తెలిపారు. ఆలయంలో జరుగుతున్న నిత్య పూజ కార్యక్రమాలు యథా విధిగా కొనసాగుతూనే ఉంటాయని భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తలకోనకు విచ్చేసి స్వామి వారి ఆశీస్సులు పొందవచ్చని స్పష్టం చేశారు. ఆలయ పునర్నిర్మాణంతో తలకోన ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాధాన్యం మరింత పెరగనుందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

## వాకాడు ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సాయి ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు ఎంపీడీవో గా ఎం.సాయి ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు నెల్లూరు జిల్లాలో ఈవో పీఆర్డిగా బాధ్యతలు నిర్వహిస్తూ సాయికుమార్ పదోన్నతి పై వాకాడు ఎంపీడీవోగా నియమించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇంచార్జ్ ఎంపీడీవోగా పని చేస్తున్న శ్రీనివాసులు నుంచి సాయి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. కార్యాలయ సిబ్బంది, నాయకులు ఎంపీడీవోను కలిసి అభినందనలు తెలిపారు...

## వాకాడు లో పేదరిక నిర్మూలన పై సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 సర్వే పై మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..వాకాడు మండలం లోని 1786 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించారని తెలియజేశారు. మండలంలో పేదరిక నిర్మూలన చేయడమే పి4 ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి, ప్రసాద్, ఎమ్మార్వో సయ్యద్, ఇక్బాల్ ఏవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో సురేష్, ట్రైనింగ్ ఆఫీసర్ షేక్.మహమ్మద్, హుస్సేన్ బాషా, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొండూరు, దుగరాజపట్నం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునసాగర్ పాల్గొని విత్తన శుద్ధి, నానో యూరియా, డిఎపి, జీవన ఎరువులు, తదితర అంశా లను గూర్చి రైతులకు అవగాహనా కలిపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు, వాకాడు ఏఎంసీ వైస్ చైర్మన్ దువ్వూరు.మధుసూదన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని దీప, రైతులు, తదితరులు పాల్గొన్నారు...

## కందాడులో శ్రీ కామాక్షి దేవి శరన్నవరాత్రుల వైభవం...

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు :




మండలం లోని కందాడు పంచాయతీ శ్రీ కామాక్షి సదాశివేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రుల వేడుకలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మూడవరోజు ఉభయదారులైన ముని కృష్ణారెడ్డి, కావమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు జరిగి భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త ధనంజయ స్వామి, నారాయణ స్వామి, పండు స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాము, మల్లికార్జున్, బాలకృష్ణ, విజయకుమార్, సదాశివపురం మద్దు మునెయ్య, సాల్వ భక్తవత్సల రాజు, సాల్వ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కందాడు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు దీపాలు వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

## ఏర్పేడు మండలంలో సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- లబ్ధిదారుల ఇళ్ల వద్దనే అందజేసిన బొజ్జల రిషిత రెడ్డి**

**- మొత్తం రూ.4.79 లక్షలు పంపిణీ**

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు :



మండల పరిధిలో సీఎం ఆర్ఎఫ్ నిధుల చెక్కులను లబ్ధిదారుల ఇళ్ల వద్దే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రుషిత రెడ్డి చేతుల మీదుగా, పేరం నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో లబ్ధిదారులు చెక్కులు అందుకున్నారు. ఈ సందర్భంగా పల్లాం గ్రామానికి చెందిన తిరుమలేష్‌కి 35,088, మేర్లపాకకు చెందిన పెంచలయ్యకు 80,635, పాతవీరాపురం గ్రామానికి చెందిన మంగయ్యకు 25,320, మునెమ్మకు 60,000, ఇసుకతాగేలికి చెందిన చెంగ మునిరెడ్డి కి 56,586, అంజీమేడు గ్రామానికి చెందిన తమ్మిరెడ్డికి 30,000, ఎస్.కండ్రిగకు చెందిన వెంకటమునికి 43,184, సరోజమ్మకు 58,536, సదాశివాపురం గ్రామానికి చెందిన రాధమ్మకు 66,010 రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు.మొత్తం లబ్ధిదారులకు పంపిణీ చేసిన నిధులు 4,79,059 ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతి అర్హుడికి ఆర్ఎఫ్ నిధులు సకాలంలో అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## డా.ఆర్.సి రెడ్డి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

- సెప్టెంబర్ 27 వ తేదీన నిరుద్యోగుల కోసం జాబ్ మేళా
- ఆర్ లోకనాథం జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి
- 450 పైగా ఉద్యోగాలు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27 వ తేదీన శనివారం ఉదయం 8 గంటల నుంచి డా.ఆర్.సి రెడ్డి డిగ్రీ కళాశాల, వేదాంతపురం నందు జాబ్ మేళా నిర్వహించబడును అని ఆర్ లోకనాథం జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తూ తిరుపతి జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకుల కోసం ఈఎంసి క్లస్టర్, శ్రీ సిటీ, తిరుపతి, మరియు చెన్నైలోని 11 బహుళ జాతీయ కంపెనీలలో 450 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునన్నారు. జిల్లాలోని పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ జాబ్ మేళా కు అర్హులన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు ఈ రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7013509543, 9988853335, ఈ మొబైల్ నెంబర్లను సంప్రదించగలరన్నారు. జిల్లా నైపుణ్యా అభివృద్ధి సంస్థ అధికారి, తిరుపతి జిల్లా ఒక ప్రకటనలో తెలియజేశారు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ సెప్టెంబర్ 26 వరకు అలాగే స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదన్నారు. జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువకులు ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో ఆధార్ ఓటిపితో ట్రైనీ రిజిస్ట్రేషన్ చేసుకొని, మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వలన్నారు.

## నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద ఉద్రిక్తత

**-విద్యార్థులకు ప్రవేశం నిరాకరణపై తల్లిదండ్రుల ఆగ్రహం**

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరులోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద బుధవారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది. కాలేజ్ గేట్ వద్ద విద్యార్థులను లోపలికి అనుమతించకపోవడంతో తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గేట్ నుండి కాలేజ్ ప్రధాన భవనం వరకు విద్యార్థులు దూరం నడవాల్సి రావడం, భద్రతా ఏర్పాట్లు సరిగా లేవని ఆరోపిస్తూ తల్లిదండ్రులు ప్రిన్సిపల్‌ను కలిసి వాగ్వాదానికి దిగారు. కాలేజ్ వద్దకు వచ్చిన తల్లిదండ్రులు కాలేజ్ యాజమాన్యాన్ని నిలదీశారు. విద్యార్థులు ప్రతి రోజూ గేట్ దగ్గర నుంచే దూరంగా నడిచి వెళ్లాల్సి వస్తోంది. వాహనాలను, విద్యార్థులను లోపలికి అనుమతించకపోవడం వల్ల అసౌకర్యం కలుగుతోంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..కాలేజ్ ప్రాంగణంలో ప్రస్తుతం కొన్ని కొత్త నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అందుకే భద్రతా కారణాల దృష్ట్యా తాత్కాలికంగా వాహనాల ప్రవేశాన్ని మరియు విద్యార్థుల రాకపోకలను క్రమబద్ధీకరించాం. త్వరలో పనులు పూర్తయిన తర్వాత సాధారణ రవాణా పునరుద్ధరిస్తాం అని వివరించారు. తల్లిదండ్రులు ఈ సమాధానంతో పూర్తిగా సంతృప్తి చెందకపోయినా విద్యార్థుల సౌకర్యం కోసం తక్షణం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భద్రతను కాపాడటం ముఖ్యమే కానీ చదువులో ఇబ్బందులు కలగకుండా చూడాలని కూడా తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు...

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన సత్యవేడు నాయకులు

**-మాజీ సీఎం జగన్ కలిసిన నూకతోటి రాజేష్, బీరేంద్ర రాజు**


ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం తిరుపతి జిల్లా సత్యవేడు వైసీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్, వైసీపీ సీనియర్ నేత, సత్యవేడు మాజీ జెడ్పిటిసి, తిరుపతి పార్లమెంట్ పరిధిలోని సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలకు సంబంధించి పార్లమెంట్ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బీరేంద్ర రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్ ఇద్దరు నాయకులను సంతోషంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సత్యవేడులో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కూటమి నేతల తీరుతెన్నులు, ప్రజల్లో వ్యాపిస్తున్న నైరాస్యం, గందరగోళ పరిస్థితుల పై ఇద్దరు నేతలు సీఎంకు వివరించారు. బీరేంద్ర రాజు తన విస్తృత అనుభవంతో స్థానిక సమస్యలు, ప్రజల అభిప్రాయాలను విపులంగా వివరించగా, నూకతోటి రాజేష్ తన సమన్వయ నైపుణ్యంతో పార్టీ బలోపేతానికి జరుగుతున్న కృషి, కార్యకర్తల తపన, ప్రజల్లో వైసీపీపై కొనసాగుతున్న నమ్మకాన్ని సీఎంకు వివరించారు. జగన్ శ్రద్ధగా విని అవసరమైన సూచనలు చేసినట్టు సమాచారం, ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నేత భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## వెలగని వీధి దీపాలు పట్టించుకోని అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం చిట్టమూరు పల్లె గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అనడానికి రాత్రిళ్ళు వెలిగే వీధి దీపాలే దిక్కు అలాంటిది గ్రామలలో ఆ దీపాల వెలుగులు కూడా పల్లెల్లో అంధకారం సేవల అయ్యాయి. ఆరూరు గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదు. ఇదే విషయాన్నీ కలిసి అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదు. దీంతో పల్లె గ్రామాలు సేవల చీకటి రోధనను వెళ్ళగక్కుతూ అరణ్య మార్గాలను తల పిస్తున్నాయ్. మండలంలోని ఆరూరు మిట్ట హరిజనవాడ గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలో సుమారు పదుల సంఖ్యలో లైట్లు మరమ్మత్తులకు గురైయ్యాయి. గత నెల రోజులుగా సమస్య పై స్పందించాలని కోరుతున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి వీధి దీపాలను పునరుద్దరించాలని కోరుతున్నారు...

## జీఎస్టీ సంస్కరణలు- పేదలకు వరం

**- శ్రీకాళహస్తిలో మోదీ నిర్మలా సీతారామన్**

**సీఎం చంద్రబాబుకు ధన్యవాద ర్యాలీలు**

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



శ్రీకాళహస్తి పట్టణంలో జీఎస్టీ తగ్గింపుకు కృతజ్ఞతగా ఎన్డీయే కూటమి నేతల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు జరిగాయి. పేదల నిత్యావసరాలపై జీరో శాతం జీఎస్టీ ప్రజలకు వరం అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మాట్లాడుతూ నాలుగు స్లాబ్ల స్థానంలో 0%, 5%, 18%గా సవరించడంతో పాటు పాపం ఉత్పత్తులపై 40% జీఎస్టీ విధించడం చారిత్రాత్మకమని అన్నారు.అనంతరం తల్లి పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో కోలా ఆనంద్,





సామంచి శ్రీనివాస్ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,మండల అధ్యక్షులు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి,టీడీపీ నేతలు మహబూబ్ భాషా, పుష్పనాథ్, కొరియర్ రవి, నెల్లూరు సుబ్రమణ్యం, అడపాల శ్రీనివాసులు, నవాబ్, బిజెపి నాయకులు జాన్ మధుకర్, శ్యాంచంద్ గెహ్లాట్, అన్నపూర్ణమ్మ, రాజా రాయల్, భీమవరం నరేష్, అమ్మపాలెం రమణారెడ్డి, బాల గురవయ్య, హరీష్, ఆనంద్, వెంకటరమణ రెడ్డి, జనం కోసం వేణు, మునిరాజ, పురుషోత్తం, మోహన్, కిశోర్, మణి, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టమంచి బై పాస్ రోడ్డు పనులు వేగవంతం కావాలి

## దొడ్డిపల్లి ఎన్ టి ఆర్ హౌసింగ్ లే అవుట్లో మౌలిక వసతుల కల్పన జరగాలి-జిల్లా కలెక్టర్

ప్రజభూమి ప్రతినిధి – తిరుపతి

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:లి చిత్తూరు పట్టణ పరిధిలోని కట్టమంచి బైపాస్ రోడ్డు పనులు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ ను ఆదేశించారు. బుధవారం చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ గాంధీ రోడ్డు, కట్టమంచి బైపాస్ రోడ్, దొడ్డిపల్లి ఎన్టిఆర్ హౌసింగ్ లే అవుట్ లను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్, ఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి సుబ్రమణ్యం, ఈఈ శంకరప్ప, డిఈ శ్రీధర్, చిత్తూరు అర్బన్ తహశీల్దార్ కులశేఖర్, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు విస్తరణకు సంబంధించి గాంధీ రోడ్డులో పనులు వేగవంతం చేయాలని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి, విద్యుత్ స్తంభాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. ఆనంతరం కట్టమంచి బైపాస్ రోడ్డు చేరుకున్న కలెక్టర్ కట్టమంచి వై జంక్షన్ నుండి మురగానపల్లి వరకు గల 2.25 కి.మీ ల



రోడ్డు నిర్మాణం లో భాగంగా 1.1 కి.మీ ల నిడివి గల బైపాస్ రోడ్డు లోని భాగానికి సంబంధించి బిటి రోడ్డు పనులు వేగవంతం కావాలన్నారు. ఇందుకు సంబంధించి , ఎంపి లాడ్స్ రూ.50 లక్షలు, కలెక్టర్, చుడా, కార్పొరేషన్ కింద రూ.47 లక్షలు నిధులు ఉన్నాయని, ఈ నిధులను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి రూపాయలు అదనంగా రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే వారం లోపు జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలన్నారు. 250 మీమీ ల మందంతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణాన్ని రెండు లేయర్లుగా వేయడం ద్వారా మరింత మరింత మన్నికగా ఉంటుందని, అవసరమైన మెటీరియల్స్ నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. రోడ్డు పై నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలలో, మలుపులలో సిసి రోడ్డు నిర్మాణాలు, అవసరమైన రెండు ప్రదేశాలలో కల్వర్ట్ లు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి సరిపడా నిధులు ఉన్నాయని, పనులలో జాప్యాన్ని అనుమతించనన్నారు. రోడ్డు పనుల నాణ్యతను పంచాయతీ రాజ్ ఎస్ఈ పర్యవేక్షించాలన్నారు. కోకావారిపల్లి రోడ్డు నిర్మాణానికి సంబంధించి నేషనల్ హైవే పిడితో సమన్వయం చేసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పర్యటనలో భాగంగా తదుపరి దొడ్డిపల్లి లోని ఎన్టిఆర్ హౌసింగ్ లే అవుట్ లను కలెక్టర్ పరిశీలించారు. హౌసింగ్ లే అవుట్ కు దారి సౌకర్యం, త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలని హౌసింగ్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు తమకు కేటాయించిన స్థలాలలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌసింగ్ లే అవుట్ లో వివిధ దశాలల్లో నిర్మాణంలో ఉన్న గృహాల ను త్వరితగతిన స్టేజ్ కన్వర్షన్ జరగలన్నారు. అయిన గృహాలలో లబ్ధిదారులు ఆవాసం ఉండేలా చూడాలన్నారు. దారి సమస్యకు అవసరమైతే ప్రైవేట్ భూమిని సమీకరించి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మించాలని స్థానికులు కోరగా మరో రెండు వారాలలో అవసరమైతే కొత్త బోర్లు వేయడం లేదా ప్రస్తుతం ఉన్న బోరులో నీటి మట్టం తగ్గినట్లైతే భూగర్భ జల వనరుల శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న బోరు లోతును మరింత పెంచి నీటి వసతిని ఏర్పాటు చేస్తామని, మూడు నెలలలో నీటి ట్యాంక్ ను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వర్షం వస్తే రోడ్డు పై వర్షపు నీరు రావడం తో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని కలెక్టర్ ను కోరగా హౌసింగ్ లే అవుట్ పనులు పూర్తి అయిన తరువాత ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు.

# కోట లో..వీధి కుక్కల స్వైర విహారం

## చిన్నారుల పై కుక్కలు దాడి - కుక్కలు స్వైర విహారంతో.. భయాందోళనలో ప్రజలు





ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట గ్రామ పంచాయతీలో కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. రోడ్ల పై, కాలనీలలో గుంపులు గుంపులుగా రోడ్ల పై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్ర వాహనదారులను వెంబడించి భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేతెత్తుతున్నారు. పిల్లలు, వృద్ధులు వీధులలోకి వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. కుక్కల దాడుల్లో తరచూ గాయాలపాలవుతున్నారు. వీధి కుక్కల నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంతో క్రమేపి వందల సంఖ్యకు చేరుకున్నాయి. పగలూ రాత్రి తేడా లేకుండా ప్రతి వీధిలో కుక్కలు తిరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికట్టాలంటూ ప్రజలు విద్యార్థుల తల్లితండ్రులు విజ్ఞప్తులు చేస్తున్న అధికారులు స్పందించడం లేదు. ఇటీవల కోట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పదుల సంఖ్యలో కుక్కల గుంపు ఉన్న దృశ్యాలు వైరల్ అయిన నేపథ్యంలో అధికారుల్లో చలనం వచ్చింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒకటి రెండు రోజులు హడావుడి చేసారు. మళ్ళీ సమస్య మొదటి కొచ్చింది. బుధవారం కోట పంచాయతీ పరిధిలోని రెడ్డి బావి వీధిలో ఓ చిన్నారిని నడి రోడ్డు పై కుక్కల గుంపు చుట్టు ముట్టాయి. చిన్నారి వెంటపడి గట్టిగా మొరుగుతూ బీభత్సం సృష్టించాయి. చిన్నారి వైపుకు దూసుకెళ్తూ దాడి చేసేందుకు ప్రయత్నించాయి. దీంతో ఆ చిన్నారి ఏం చేయాలో..ఎటు వెళ్లాలో..తోచక నిస్సహాయ స్థితిలో ఉండిపోయింది. గుక్క తిప్పి ఏడుస్తున్న చిన్నారిని అటు వైపు వెళుతున్న కొందరు గమనించి కుక్కల గుంపును తరిమివేసారు. కుక్కల నియంత్రణకు అధికారులు వేగవంతంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని కోట పంచాయతీ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు...

# ఈ వి ఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## -గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం గోడౌన్ లను తనిఖీ చేసి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ముందస్తు చర్యల్లో భాగంగా 2002 ఓటరు జాబితాతో 2025 ఓటరు జాబితాను సరిపోల్చే కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ ప్రక్రియ జిల్లాలో సెప్టెంబర్ 19 నుండి 26 వ తేది వరకు కొనసాగుతుందని, ఇప్పటి వరకు 25 శాతం జాబితా సరిపోలిందని, ఈ ప్రక్రియ నిర్వహణలో రాష్ట్రం



లో ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా బోగస్, మరణించిన వారిని జాబితా నుండి తొలగించి పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించవచ్చన్నారు. జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్ ల పరిధిలో బి ఎల్ ఓ లకు ఈ ప్రక్రియ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ బిఎల్ఏ ద్వారా పరిశీలించవచ్చునని తెలిపారు. దీనితో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ దృష్టికి వచ్చిన బోగస్, మరణించిన వారి వివరాల ను బిఎల్ఓ లకు తెలిపి ఓటరు జాబితా నుండి తొలగించే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. 18 సం. ల వయసు పూర్తి చేసి నూతనంగా ఓటరు గా నమోదు చేసే ప్రక్రియ సంతృప్తికరంగా కొనసాగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ప్రతినిధి సురేంద్ర కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పరదేశి, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, జనసేన పార్టీ ప్రతినిధి యశ్వంత్, సిపిఎం పార్టీ ప్రతినిధి గంగరాజు, ఎలెక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేంద్ర, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవలు జరగాలి - జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవలు జరగాలని, జిల్లా యంత్రాంగం పూర్తిగా సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ లాయన్స్ క్లబ్ గవర్నర్ అశ్వత నారాయణ, దాత సివి భానుమూర్తిరెడ్డి లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్, ఏఓ వాసుదేవన్, లయన్స్ క్లబ్ చైర్ పర్సన్ చంద్ర శేఖర్ రెడ్డి, సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అదే విధంగా కలెక్టరేట్ ప్రాంగణంలో రూ.7 లక్షల విలువ గల ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా సచివాలయానికి ప్రతి సోమవారం సుమారు 300 నుండి 400 మంది అర్జీ దారులు సుదూర ప్రాంతాల నుండి వస్తారని, వీరికి ఈ ఆర్ఓ ప్లాంట్ ద్వారా ఉచితంగా మంచి నీటి సరఫరా ఇవ్వగలమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆర్ఓ ప్లాంట్ ను నిర్వహించడానికి, శుభ్రం చేయడానికి, ఇతర అవసరాల కోసం సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలకు ఉచితంగా మరియు పెద్దవారికి నామమాత్రపు ఖర్చు తో కంటి పరీక్షలు, కళ్లజోళ్ళు పంపిణీకి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరగా తప్పక సహ కారం అందిస్తామని, ప్రభుత్వం తరపున దాదాపు 3000 మంది అర్హుల జాబితాను సైతం అందించడం జరుగుతుందన్నారు. ఆర్ఓ ప్లాంట్ దాత సివి భానుమూర్తి మాట్లాడుతూ జిల్లా సచివాలయంలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు కోరిన వెంటనే స్థలం కేటాయించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహణకు ఒక లక్ష రూపాయలు లయన్స్ క్లబ్ ట్రస్ట్ కు అందించారు. కణ్ణన్ కళాశాల, పిసిఆర్ కళాశాలలో ఆర్ ఓ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని కోరారు.



# ఆటో నగర్ ను ఏర్పాటు చేయాలనీ ముఖ్యమంత్రికి వినతి-ఎమ్మెల్యే విజయ శ్రీ

ప్రజభూమి ప్రతినిధి – నాయుడు పేట



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలో నాయుడుపేట లో ఆటో నగర్ని ఏర్పాటు చేయాలి. ముఖ్యమంత్రి చంద్రబాబును రాష్ట్ర సచివాలయంలో సూళ్లూరుపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు నెలవల.విజయశ్రీ, మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. నాయుడుపేట మున్సిపాలిటీలో ఆటోనగర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. నాయుడుపేట చుట్టు పక్కల ఉన్నటువంటి గ్రామాలకు పట్టణాలకు మధ్యలో ఉండటం వల్ల 300 మంది కుటుంబాలు ఈ రంగం పైన ఆధారపడి జీవిస్తున్నారు. ఈ కుటుంబాల పైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతగా తీసుకొని వీళ్ళకి చేయూత కలగ చేస్తారని ఎమ్మెల్యే కోరారు...

## బీడీ కాలనీలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి

నాయుడుపేట టౌన్




తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం లోని బీడీ కాలనీలో బుధవారం నాడు నవజీవన్ ఆర్గనైజేషన్ ఇట్స్ పై అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నివారణ కేంద్ర భాగ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. నవజీవన్ ఆర్గనైజేషన్ ద్వారా అనేక ప్రాంతాల్లో విస్తృతంగాఎయిడ్స్ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియపరిచారు. కొన్ని ప్రాంతాల్లో ఎయిడ్స్ వచ్చిన వారిని పెద్ద జబ్బుగా పరిగణించి వారిని అంటరాని వారిగా చూడడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఎయిడ్స్ రాకుండా పలు జాగ్రత్తలను వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పైన కూడా పట్టణ ప్రజలకు మరియు గ్రామ ప్రజలకు మా సంస్థ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. వేడి చేసిన నీటిని మాత్రం తీసుకుంటే మంచిది . ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కే సుమ, ఓ ఆర్ డబ్ల్యు పి శ్రావణి, ఎం సాయి లక్ష్మి, గ్రామ ప్రజలంతా పాల్గొనడం జరిగింది.

## దసరా మామూలు ఇవ్వలేదని నర్సు పై హిజ్రాల దాడి

ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు



నెల్లూరు జిల్లా కందుకూరులో బుధవారం దారుణ ఘటన చోటు చేసుకుంది. దసరా మామూళ్లు డిమాండ్ చేస్తూ కొందరు ట్రాన్స్ జెండర్లు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేస్తున్న నర్సు పై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కందుకూరులోని కోవూరు రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్



ఆసుపత్రిలోకి ఆరుగురు ట్రాన్స్ జెండర్లు ప్రవేశించారు. అక్కడ విధుల్లో ఉన్న నర్సు వద్దకు వెళ్లి దసరా పండుగకు మామూలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె ఇచ్చిన డబ్బులు సరిపోలేదని ఆగ్రహంతో ఊగిపోయిన వారు ఒక్కసారిగా ఆమె పై దాడికి దిగారు. నిందితులు మద్యం మత్తులో ఉన్నారని అసభ్య పద జాలంతో దూషిస్తూ నర్సు జుట్టు పట్టుకునిలాగి ఆమె బట్టలు చించి వేసి అమానుషంగా ప్రవర్తించారని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఈ అరాచకంతో ఆసుపత్రిలో భయానక వాతావరణం నెలకొంది. ఈ ఘటన పై ఆసుపత్రి యాజమాన్యం వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దర్యాప్తు ప్రారంభించారు...

# ఉన్నం వాసుదేవ నాయుడుని సన్మానించిన చింతా రాజేంద్ర

## -ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకానికి కృతజ్ఞతలు

ప్రజాభూమి ప్రతినిధి –

శ్రీకాళహస్తి టౌన్ :



వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన చింతా రాజేంద్ర, చిత్తూరు వైసిపి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడుని బుధవారం ఘనంగా సన్మానించారు. ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పదవి రావడంలో ఉన్నం వాసుదేవ నాయుడు చేసిన కృషి ఎంతో ఉందని పేర్కొంటూ, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మూరు సురేష్, గంధం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ త్రిపుర భైరవి దేవిగా శ్రీ మరకత శక్తి కాళీ దేవి దర్శనం

ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు బుధవారం శ్రీ దశమహా విద్యా దేవతల దివ్యోత్సవములు, ముడవ రోజు కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ త్రిపుర భైరవికి విశేష పంచామృత అభిషేకం, హెూమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ త్రిపుర భైరవి దేవి రూప అలంకరణలో విశిష్ట పూజ, హెూమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీ మూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు...

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 25, సెప్టెంబర్ 2025


# తిరుమలకు చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం బుధవారం సాయంత్రం తాజ్ హొటల్ నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కి ఘన స్వాగతం లభించింది. అనంతరం ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు. వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు బుధవారం సాయంత్రం తిరుమల గాయత్రి అతిథి గృహం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి టి టి డి చైర్మన్ బి. ఆర్ నాయుడు, టి టి డి, సి వి ఎస్ ఓ మురళి కృష్ణ, జె ఈ ఓ వీర బ్రహ్మం తదితరులు స్వాగతం పలికారు. ఎ వి రాజమౌళి సెక్రటరీ, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఆ. ప్ర. రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశ, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, చంద్రగిరి, పూతలపట్టు ఎమ్మెల్యే లు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, మురళి మోహన్, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, ఏపీ గ్రీనింగ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్, లైఫ్ టైం మెంబర్ గా కొణిదెల రాజేంద్ర..!

ప్రజాభూమిప్రతినిధి - చంద్రగిరి



చంద్రగిరి మండలం రాయలపురం గ్రామానికి చెందిన ప్రస్తుతం బెంగుళూరులో డాన్స్ మాస్టర్ గా సేవలందిస్తున్న కొణిదెల రాజేంద్ర బాబుకు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లైఫ్ టైం నెంబర్ గా ఢిల్లీ వారు నియమించడం జరిగింది. ఇటీవలే తమిళనాడుకు చెందిన ఆసియ ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ కొణిదెల రాజేంద్రకు డాన్స్ మాస్టర్ గాను మరియు సోషల్ సర్వీస్ చేసినందుకుగాను గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ప్రస్తుతం తనకు ఈ పదవి రావడానికి సపోర్ట్ చేసిన అహ్మద్ సోహెబ్ బెంగళూర్ వాళ్లకి రాజేంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు. నేను బెంగళూరులో చేస్తున్న సోషల్ సర్వీస్ గుర్తించి వాళ్లు నాకు ఈ మెంబర్షిప్ ఇవ్వడం జరిగిందని, ఈ పదవిలో నేను నావంతు ప్రజలకు ఉపయోగపడే విధంగా సహాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతానని అన్నారు. రాజేంద్ర కు ఈ పదవి రావటంతో స్థానికులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

# గిరిజనులను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## -జనసేన నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం



ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు

జనసేన పర్యటనలో భాగంగా పొయ్య ఎస్టీ కాలనీలోనీ చాలా మంది ప్రజలు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేవని అందువల్ల మా పిల్లలను పాఠశాలకు పంపించాలి అంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ముఖ్యంగా రేషన్ కార్డులు లేనందువలన బియ్యం తీసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ రోజు ఎస్టీ కాలనీ వాసులను పొయ్య సచివాలయం దగ్గరకు తీసుకొని వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. అధికారులు సానుకూలంగా స్పందించి తక్షణమే ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకొని నమోదు చేసుకున్నారు. పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట.చిరంజీవి, గంధం శ్రీనివాసులు, మనీ, భాను ప్రకాష్ , తదితరులు పాల్గొన్నారు...

# నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికిన కూరపాటి శంకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి -సత్యవేడు:



తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సందర్భంగా కుటుంబ సమేతంగా శ్రీవారికి పట్టు వస్త్రాలు అందజేయడానికి విచ్చేసినటు వంటి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం పలికిన సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి. ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మంత్రి నారా లోకేష్ కు సత్యవేడు నియోజకవర్గం విషయాలు వివరిస్తూ పార్టీ బలోపేతానికి జరుగుతున్న కృషి, కార్యకర్తల ఉత్సహం, ప్రజల్లో పథకాల పై పెరుగుతున్న నమ్మకాన్ని వివరించడం జరిగినదన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ...

## - ప్రధాని మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా బిజెపి సేవా కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :




ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా సేవా పక్షోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ 109వ పోలింగ్ బూత్ వద్ద పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం ప్రతిరోజూ చెత్తతో, దుమ్ముతో పోరాడుతూ పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు నిజమైన అజ్ఞాత హీరోలు. మోడీ 'స్వచ్ఛ భారత్' కల ఈ కార్మికుల కృషితోనే సాకారం అవుతోంది. మోడీ జన్మదిన వేడుకలను వారిని గౌరవించే విధంగా జరపడం గర్వకారణం అని అన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి సాధిస్తోందని, అట్టడుగు వర్గాల అభ్యున్నతే దేశ ప్రగతికి మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండ్రిగ ఉమా, పోలింగ్ బూత్ అధ్యక్షులు ప్రియాంక, లత, జ్యోతి, అరుణతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలచ్చురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్

ప్రజాభూమిప్రతినిధి - పెళ్లకూరు



తిరుపతి జిల్లా బుదువారం పెళ్ళకూరు మండలంలోని పాలచ్చురు గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు ఈ కార్యక్రమం యొక్క ప్రయోజనాలు వివరించి అందుకు తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలు గురించి తెలియజేసి అందరికీ మొక్కలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వరదయ్యపాలెం వైసీపీలో గందరగోళం.. ఎంపీపీ సీటు కోసం రగడ

- దయాకర్ రెడ్డి వర్సెస్ దామోదర్ రెడ్డి ● ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం
- దయాకర్ రెడ్డి ఎంపీటీసీలను క్యాంపుకు తరలించినట్లు విశ్వసనీయమైన సమాచారం వాస్తవమా కాదా తెలియాల్సి ఉంది
- చాప కింద నీరులా దామోదర్ రెడ్డి పావులు కదుపుతున్నట్లు సమాచారం
- దామోదర్ రెడ్డికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి తహతహలాడుతున్న దయాకర్ రెడ్డి
- పార్టీ ప్రతిపక్షంలో ఉన్న త్వరలో ఎన్నికలు రాబోతున్న దయాకర్ రెడ్డి ఎంపీపీ అవ్వాలనుకుంటున్నడం కేవలం దామోదర్ రెడ్డికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం కోసమేనా

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండల ఎంపీపీ పద్మప్రియ దామోదర్ రెడ్డినీ మార్చే ప్రయత్నం చేస్తున్న వరదయ్యపాలెం మండల వైసీపీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి. దాదాపు 9 మంది ఎంపీటీసీల్ని క్యాంపుకు తీసుకొని వెళ్లిన దయాకర్ రెడ్డి. పార్టీ ఆవిర్భావం నుండి వరదయ్యపాలెం మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి మండలంలో కీలక పాత్ర వహిస్తూ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆస్తులు సైతం అమ్ముకున్నాడని చెబుతారు. గత వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన జనరల్ బాడీ ఎన్నికల్లో దయాకర్ రెడ్డి భార్య ఎంపీపీగా హేమలత రెడ్డి అని అధిష్టానం కూడా దాదాపు ఫిక్స్ చేసింది. కానీ ఎన్నికల ఫలితాల తరువాత అప్పటి వైసీపీ నియోజకవర్గ స్థాయి కీలక నాయకుడి ఆశీస్సులతో డీల్ కుదుర్చుకున్న కాంట్రాక్టర్ దామోదర్ రెడ్డి అనూహ్యంగా రేసులోకి వచ్చి ఆయన భార్య పద్మప్రియను ఎంపీపీగా చేయడానికి దాదాపు ఎంపీటీసీల్ని క్యాంపుకు తరలించారు. ఇది అప్పట్లో రాష్ట్రంలో సంచలనముగా మారింది. అప్పట్లో దామోదర్ రెడ్డి దయాకర్ రెడ్డిని అధిష్టానం పెద్దలు పిలిపించి రెండున్నర, రెండున్నర సంవత్సరం పదవిని పంచుకోవాలని సలహా ఇచ్చిన ససేమిరా అన్న దయాకర్ రెడ్డి పార్టీకి విధేయతగా ఉన్న తనను రాజీ పడమంటారా..రాజి అయ్యే ప్రసక్తే లేదని రేసు నుండి తప్పుకున్నారు. తనను రాజకీయంగా దెబ్బతీసిన దామోదర్ రెడ్డిని కచ్చితంగా రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలనుకున్న దయాకర్ రెడ్డి మండల మరియు నియోజకవర్గ జిల్లా స్థాయిలో మెజార్టీ నాయకుల మద్దతుతో ఎంపీటీసీలను క్యాంపుకు తరలించారని సమాచారం వాస్తవమా కాదా తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా నియోజకవర్గంలో వైసీపీకి అత్యంత కీలకమైన మండలం వరదయ్యపాలెం ప్రస్తుతమున్న రాజకీయ పరిణామాలతో పార్టీ డ్యామేజ్ కాకుండా కొంత మంది నాయకులు మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. అవిశ్వాస తీర్మానానికి కచ్చితంగా దయాకర్ రెడ్డి సన్నాహాలు చేసుకుంటున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. వస్తావమా కాదా తెలియాల్సి ఉంది. నియోజకవర్గ సమన్వయకర్త నూక తోటి రాజేష్, జిల్లా పెద్దలు రంగంలోకి దిగనున్నట్లు కూడా సమాచారం. దీని పై ఈ ఇద్దరు వైసిపి కీలక నాయకులు స్పందించాల్సి ఉంది.

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు

## - పాల్గొన్న ఎమ్మెల్యే పులవర్తి దంపతులు...!

ప్రజాభూమిప్రతినిధి - చంద్రగిరి




చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి దేవీ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం సతీ సమేతంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు. ముందుగా టవర్ క్లాక్ వద్ద ఉన్న వినాయక స్వామి దేవాలయం వద్దకు ఎమ్మెల్యే సతీ సమేతంగా చేరుకున్నారు. శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈఓ మమత కూటమి నాయకులు, భక్తులు, ఎమ్మెల్యే దంపతులను సాదరంగా ఆహ్వానించారు. శ్రీ వినాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించి, వెండి కవచంతో కూడిన గజవాహన దాతలతో పాటు ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఆలయ పూజారి ఎమ్మెల్యే దంపతులు, గజవాహన దాతలతో కలిపి గజ వాహనానికి ప్రత్యేక పూజలు జరిపించారు. అమ్మవారి వాహనమైన గజవాహనాన్ని టవర్ క్లాక్ వినాయక స్వామి ఆలయం నుంచి వాహనాన్ని మోస్తూ ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే మరియు దాతలు కలిసి ఆలయ ఈవో చైర్మన్ లకు అందజేశారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, ఈవో, చైర్మన్, సభ్యులు కలసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే దంపతులకు కండువాలతో సత్కరించారు. ఆలయ పూజారి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ శాశ్వత గజవాహన ఉభయ దాతలు కీర్తిశేషులు జి.ర్ రాజగోపాల్ , జి.ర్ కుప్పమ్మ జ్ఞాపకార్థం, వారి వారసులు జి.ర్ విజయ రాఘవులు, బేబీ రాణి, జి.ర్ చక్రపాణి, సత్యనారాయణ, హేమావతి ఆధ్వర్యంలో ఈ వెండి గజవాహనం సమర్పించారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో గజవాహనాన్ని సమర్పించిన దాతలకు ఎమ్మెల్యే నమస్కరిస్తూ అభినందించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శాశ్వత ఉభయ దారులు, తాత్కాలిక ఉభయ దారులు గజవాహనం, గొడుగులు, అన్నదానంతోపాటు దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా, వైభవంగా జరిగేందుకు సహకరించిన ప్రతిఒక్కరికి ఎమ్మెల్యే పులివర్తి కృతజ్ఞతలు తెలిపారు.

# కోట మండలంలో చెరువులు, కాలువలు, బఫర్ జోన్ ప్రాంతాలు దర్జాగా కబ్జా.?

- కోట మండల ఇరిగేషన్ అధికారుల తీరు పై సర్వత్రా విమర్శలు
- ఇరిగేషన్ స్థలాల ఆక్రమణ, బహుళ అంతస్తులు, ఇష్టారీతిన నిర్మాణాలు
- సమాచారమిస్తున్నా..ఫిర్యాదు లొస్తున్నా..పట్టని కోట మండల ఇరిగేషన్ అధికార యంత్రాంగం
- ఇరిగేషన్ అధికారులకు సవాల్ విసురుతున్న ఆక్రమణదారులు

ప్రజాభూమి ప్రతినిధి - కోట






తిరుపతి జిల్లా కోట మండలంలో చెరువులు, కాలువలు, కుంటలు, ఇతర నీటి వనరులే ప్రధాన లక్ష్యంగా ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. ఈ నీటి వనరులు, వీటికి సంబంధించిన బఫర్ జోన్ల ఆక్రమణలు, వాటి పైని నిర్మాణాల పై సమాచార మిచ్చినా ఫిర్యాదులు చేసినా కోట మండల జల వనరుల శాఖ అధికారులు మాత్రం ఉలకరు..పలకరు.. ప్రశ్నిస్తే..సరే అంటారు.. ఊరుకుంటారు..గట్టిగా మాట్లాడితే ఆన్ డ్యూటీ అంటారు.. ఒత్తిడి తెస్తే ఫోటోలతో సరిపెడుతారు.. రైతులు, ప్రజలు, ఫిర్యాదు దారుల సహనాన్ని పరీక్షిస్తారు. ఈ అధికారులకు ఏడాది మొత్తం చూసినా రమారమీ పట్టుమని పది ఫిర్యాదులు అందకున్ననూ వృత్తి పట్ల అంకితభావం అస్సలు కనపడదు. కోట ఆర్టీసీ - గూడూరు మార్గంలో వయా క్రాస్ రోడ్డు ప్రధాన రహదారుల పక్కనే కోట్ల రూపాయల విలువైన పంట కాలువ, బఫర్ జోన్ పరిధిలోని భూములు ఆక్రమణలకు గురవుతున్నప్పటికీ ఆక్రమణ దారుల పట్ల అధికారులు కఠినంగా వ్యవహరించకపోవడం, ఆక్రమణలకు సంబంధించి సమాచార హక్కు చట్టం ధరఖాస్తులకు సైతం నెలలు గడచినా స్పందించకపోవడం ఫిర్యాదు దారులను మభ్య పెట్టడం. కాలయాపన చేయడం. ఇలా వీరి ప్రతి కదలిక ప్రతి స్పందన అనుమానాలకు తావిస్తోంది. వీరి అలసత్వం, అలక్ష్యం, బాధ్యతా రాహిత్యం కారణంగా జల వనరుల శాఖకు అవినీతి మచ్చ అంటుతోంది. ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. కోట మండలంలో వ్యవసాయాధారిత కుటుంబాలు ప్రధానంగా చెరువులతో పాటుగా ఈ కాలువల ద్వారా ప్రవహించే నీటితో సాగు చేస్తున్నాయి. కొన్ని గ్రామాల్లోనైతే వ్యవసాయానికి బోర్ల మీద ఆధారపడే పరిస్థితులు కూడా లేవు. సహజ నీటి వనరులే దిక్కు. పంచాయతీ అధికారులు ఎందుకు మిన్నకున్నారో..పొజిషన్ సర్టిఫికెట్లు ఎలా ఇస్తున్నారో..అర్ధమే కాదు.. కొన్ని చోట్ల ఐతే..కాలువల మీదే రెండు, మూడు అంతస్తుల భవంతులు నిర్మిస్తున్నారు. ఇష్టానుసారంగా శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారు. వ్యాపారాలు సాగిస్తున్నారు. జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులు.? తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సర్వే చేయించి ఆక్రమణల చెర నుండి కాలువలను రక్షించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులోనూ ఆక్రమణకు గురికాకుండా హెచ్చరిక బోర్డులు నాటాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. కొన్ని చోట్ల ఆక్రమణదారులకు బడాబాబుల అండదండలు లేకపోలేదు. ఈ క్రమంలో ఆక్రమణల గుర్తింపుకు సర్వే మొదలెట్టినా తొలగింపు సజావుగా సాగుతుందనేది ప్రశ్నార్థకమే! రాజకీయ నాయకుల ఒత్తిడులకు తలొగ్గకుండా, ప్రలోభాలకు లొంగకుండా, గతంలో చేసుకున్న చట్టవ్యతిరేక ఒప్పందాలు, కుదుర్చుకున్న హామీలను నీటి మూటలుగా భావించి వాటిని ఏమాత్రం ఖాతరు చేయకుండా ఆక్రమణదారుల పట్ల కఠిన వైఖరితో అంతఃకరణ శుద్ధితో చిత్తశుద్ధితో కాలువలు, బఫర్ జోన్ల పైన ఉన్న ఆక్రమణల తొలగింపు ప్రక్రియను సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ రూపొందించుకుని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజా విశ్వాసం చూరగొంటారని ఆశిద్దాం...

## రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారి కి పట్టు వస్త్రాలు సమర్పించిన
# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కుటుంబ సభ్యులు






ప్రజాభూమి ప్రతినిది– తిరుమల:
శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారి కి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు బేడీ ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కుటుంభ సభ్యులు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుపతి మహతి కళాక్షేత్రంలో తమిళనాడుకు చెందిన పి.ఆనంద్ జయరామ్ బృందం తమ నృత్య కళాకారులతో ప్రదర్శించిన "ఆండాళ్ రంగనాథుల కళ్యాణ వైభవ" భరతనాట్య సంప్రదాయ నృత్య రూపకం సభను అలరించింది. ఈ కార్యక్రమం నృత్యాంజలితో ప్రారంభమయ్యింది. ఆపై గోదా స్తుతి, తదుపరి వర్ణం, శ్రీమన్నారాయణుని శ్రీపాదమే శరణు, దశావతారస్తుతి వంటి నృత్యములు నయనానందకరంగా సాగింది. ఈ కార్యక్రమం హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సప్తగిరి మాసపత్రిక సీనియర్ ఉప సంపాదకురాలు డా. అల్లాడి సంధ్య, భక్తులు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్ కు ఘన స్వాగతం




ప్రజాభూమిప్రతినిధి – రేణిగుంట
తిరుపతి తిరుమల పర్యటన నిమిత్తం నేటి బుధవారం రాత్రి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్ కు ఘన స్వాగతం లభించింది. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, ఎం హరి జవహర్ లాల్ ఎక్స్ ఆపిసియో సెక్రెటరీ రెవెన్యూ, (ఎండోమెంట్ ), జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎం. రవి ప్రకాష్ ఐ జి, కరీముల్లా షరీఫ్ విజిలెన్స్ ఎస్పీ, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తదితర అధికారులు ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ రోడ్డు మార్గాన తిరుమలకు బయల్దేరి వెళ్ళారు.

## అన్నపూర్ణేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీచెంగాలమ్మ పరమేశ్వరి



ప్రజాభూమిప్రతినిధి – చిట్టమూరు
చిట్టమూరు మండలం , ఆరూరు గ్రామంలో వెలసిన శ్రీచెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారు ఆలయం నందు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, పరిమళభరిత పుష్పాలతో అమ్మవారి ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తదుపరి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో గ్రామపురోహితులు తాడేపల్లి లోకేష్ శర్మ మహిళల చే అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించడమైనది. త్రిమూర్తుల అంశ, వేదమాత, సకల మంత్ర శక్తి దేవత అయిన అన్నపూర్ణేశ్వరి మాతను పూజించడం వలన అమ్మవారిని అన్నపూర్ణ దేవి రూపంలో దర్శించుకోవడం ద్వారా ఇంట్లో ఆహార కొరత ఉండదని, ఆశీర్వాదాలు లభిస్తాయనీ అన్నపూర్ణేశ్వరి మాత పూజ యొక్క విశిష్టతను గూర్చి అర్చకులు భక్తులకు తెలియజేశారు. కొరారి లక్ష్మి వెంకటరమణయ్య దంపతులు, కుటుంబ సభ్యులు చెంచయ్య విజయమ్మ, దంపతులు, మూడవ రోజు ఉభయ దాతలు గా వ్యవహరించారు. పూజలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు, తదుపరి అన్న ప్రసాదం, మధ్యాహ్నం అన్నదానం చేయడమైనది.

## శ్రీ మీనాక్షి దేవి అలంకరణలో మరగదాంబిక అమ్మవారు దర్శనం



ప్రజా భూమి ప్రతినిధి – నాగలాపురం
నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడవ రోజైన బుధవారం శ్రీ మరగదాంబిక అమ్మవారికి ఉదయం అభిషేకం, యాగశాల మండపం నందు హోమం, వేదపారాయణం, అమ్మవారికి కుంకుమ పూజలు అర్చకులు నిర్వహించారు. సాయంత్రము శ్రీ మరగతాంబిక అమ్మవారికి పంచామృతములతో మహాభిషేకం, ధూపదీప నైవేద్యములతో మహాదీపారాధన కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రదోష మండపంలో అమ్మవారి ఉత్సవమూర్తికి వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో అలంకరించి లలితా సహస్రనామార్చనలు, ఊంజల్ సేవ కార్యక్రమం రమణీయంగా జరిగింది. శ్రీ మరగధాంబిక అమ్మవారు శ్రీ మీనాక్షి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సత్యవేడు మండలం దాసుకుప్పం గ్రామ వాస్తవ్యులు మాజీ సురుటపల్లి ఆలయ చైర్మన్ బాలాజి రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయం నందు శ్రీ చక్రం, రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా భక్తులను ఆకట్టుకున్నాయి. ఉభయదారులకు ఆలయ కార్యనిర్వహణాధికారిణి పి.లత ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదములు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి దేవస్థానం తరపున కనకదుర్గమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :
దసరా నవరాత్రుల సందర్భంగా బుధవారం విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి, శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం నుండి బాపిరెడ్డి దంపతులు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు, డిప్యూటీ ఈఓ ఆర్. కృష్ణారెడ్డి దంపతులు, ఆలయ పర్యవేక్షకులు టీ. రవి, నాగభూషణం, ఆలయ అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫల, పుష్ప ప్రదర్శన, మీడియా సెంటర్ ప్రారంభించిన టీటీడీ చైర్మన్



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల
టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు బుధవారం తిరుమలలో కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫల, పుష్ప, ఫోటో ప్రదర్శనతో పాటు రామ్ భగీచా–2 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్లో చైర్మన్ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యే వార్షిక బ్రహ్మోత్సవాల వైభవాన్ని ఫల, పుష్ప, ఫోటో ప్రదర్శన ప్రతిబింబిస్తోందని తెలిపారు. తిరుమలలో రవాణా, క్యూ లైన్ విధానం, అన్నప్రసాదం, లడ్డు ప్రసాదం పంపిణీ తదితర విశేషాలను తెలియజేసే అరుదైన ఫోటోలు ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఆయుర్వేద, అటవీ శాఖ, శిల్పకళాశాల స్టాల్స్ను ఆయన అభినందించగా, టీటీడీ పబ్లికేషన్స్, అగరబత్తి స్టాల్ను కూడా సందర్శించారు. గార్డెన్ విభాగం రూపొందించిన ఘటోత్కచ, బకాసుర, సురస, ద్రౌపది స్వయంవరం వంటి పురాణ నేపథ్య పుష్ప అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని చైర్మన్ కొనియాడారు. అదేవిధంగా, బెంగళూరుకు చెందిన కళాకారిణి శ్రీమతి గౌరి రూపొందించిన సైకత శిల్పంలో ఆనందనిలయ విమాన వెంకటేశ్వరుని మోసుకెళ్తున్న మహాగరుడ రూపకల్పన విశేషంగా ఆకట్టుకుంటోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుమలలో మీడియా అందిస్తున్న సేవలను అభినందించిన చైర్మన్ శ్రీవేంకటేశ్వర స్వామి వైభవాన్ని స్ఫూర్తిదాయకంగా ప్రచారం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రతికూల అంశాలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలని, వాటికి పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తామని, వాటిని సంచలనాత్మకంగా చూపించడం మానుకోవాలని మీడియాకు సూచించారు. స్వామి అనుగ్రహంతో భక్తులందరూ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆనందంగా తిలకించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జనకీదేవి, శాంతారామ్, నరేష్ కుమార్, జంగా కృష్ణమూర్తి, చీఫ్ పీఆర్వో డా.టి.రవి, గార్డెన్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, ఎస్వీ శిల్ప కళాశాలకు చెందిన వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి తో కలిసి శ్రీవారి సేవలో పాల్గొన్న తుడా చైర్మన్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుమల:
తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా బెడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి కి టీడీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింగాల్, బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం సిఎం శ్రీవారి ఆలయంలోకి చేరుకొని శాస్త్రోక్తకంగా స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్యమంత్రి వెంట తుడా చైర్మన్ టీటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి వున్నారు.

## బంగారు కుటుంబాలను గూడూరు నియోజకవర్గంలో ఎంత మంది దత్తత తీసుకుంటారు?




ప్రజాభూమిఆర్సిఇంచార్జ్ – గూడూరు
తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం పేదరిక నిర్మూలన కోసం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శిగా ఉంటూ కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు తెలిపారు. గూడూరులోని ఎమ్మెల్యే, గూడూరు నియోజకవర్గ కో – ఆర్డినేటర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కంపెనీలు, ధనవంతులు, పారిశ్రామిక వేత్తలు, గూడూరు నియోజకవర్గంలోని పరిశ్రమలు కలిపి ఎంత మంది మార్గదర్శులుగా నిలిచి బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటారోనని గూడూరు నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మూడు విధాలుగా దత్తత తీసుకోవచ్చు..
మార్గదర్శి దత్తత తీసుకోవడం.. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోని, ఆర్థికేతర సాయం అందించడం, దీనికి కాలపరిమితి ఉండదు. ఫండ్ ఏ నీడ్..బంగారు కుటుంబాల ఆర్థిక అవసరాలు గుర్తించి వారికీ నగదు సాయం అందించడం, దీనికి కాలపరిమితి ఉంటుంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం, ఒక ప్రాంతంలో ఊరులల్లో సమాజ అవసరాలు తీర్చడం. అక్కడ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం. గూడూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎన్ని బంగారు కుటుంబాలు ఉన్నాయి. ఏ మండలంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి అని ప్రజలు అనుకుంటున్నారు...


# కార్మికుల ఘన నిరసన

### రోజుకు ఎనిమిది గంటలే పని సమయం. లేదా హక్కు పోరాటం కొనసాగుతుంది



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్
తిరుపతి జిల్లా గూడూరు పట్టణం కార్మికుల నినాదాలతో మార్మోగింది. పని భారాన్ని తగ్గించి రోజుకు కేవలం ఎనిమిది గంటల పనిని మాత్రమే అనుమతించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు పెద్ద ఎత్తున రోడ్ల పైకి వచ్చి ఆందోళన చేపట్టారు. బుధవారం టవర్ క్లాక్ సెంటర్ వద్ద జరిగిన నిరసనలో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు దారుణంగా దోపిడీకి గురవుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. 12 నుండి 14 గంటల పాటు పని చేయించడమే కాకుండా వేతనాలు కూడా ఆలస్యంగా చెల్లిస్తున్నారని ఆరోపించారు. నాయకులు మాట్లాడుతూ..కార్మిక చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలి. అదనపు పనికి ప్రత్యేకంగా ఓవర్ టైం వేతనం ఇవ్వాలి. కూలీలకు భద్రతా చర్యలు కల్పించాలి. కనీస వేతనాలను వెంటనే పెంచి అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. నిరసనలో పాల్గొన్న వందలాది మంది కార్మికులు ఎనిమిది గంటల పని మా హక్కు. కూలీ హక్కులే దేశ అభివృద్ధికి పునాది. కూలీలను వంచించొద్దు అంటూ నినాదాలు చేశారు. ప్రజల మద్దతు కోరుతూ కార్మిక సంఘాలు ప్రకటించాయి త్వరలోనే జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఇటువంటి నిరసనలతో పాటు దీక్షలు, ర్యాలీలు నిర్వహించనున్నామని తమ డిమాండ్ల పై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున బంద్ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు...

## తిరు వెంకట ఆటో ఫైనాన్స్ ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు
శ్రీకాళహస్తి పట్టణం పానగల్ బైపాస్ రోడ్లో తిరువెంకట ఆటో ఫైనాన్స్, ఆటో కన్సల్టెన్సీ కార్యాలయం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రొప్రైటర్స్ కోగిల అశోక్, కోగిల దినేష్ ఆహ్వానం మేరకు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానిక యువత వ్యాపారాల్లో ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ సంస్థ ద్వారా ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులకు అవసరమైన ఆర్థిక సాయం, మార్గదర్శనం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి సర్పంచ్ కోగిల నాగేంద్ర, ప్రొప్రైటర్స్ కోగిల అశోక్, కోగిల దినేష్తో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు...

## పిట్టివానిపల్లి రొయ్యలు గుంటలు ఆపకపోతే ఆత్మహత్య చేసుకుంటాం

### - గ్రామస్థులు తహసీల్దారు వినతిపత్రం రూపంలో హెచ్చరికలు



ప్రజాభూమిప్రతినిధి – చిట్టమూరు
చిట్టమూరు మండలం పిట్టి వానిపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా వైద్యులు చెరువులు నిర్మాణం ఆపకుంటే ఆత్మహత్యకు పాల్పడతామని పిట్టివానిపల్లి గ్రామస్తులు తాసిల్దార్ వినతి పత్రం అందజేశారు. గతంలో పలుమార్లు రెవెన్యూ అధికారులకు ప్రభుత్వ అనాధనం భూములు పోరంబోకు భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసేందుకు జెసిబి లు తెచ్చిపెట్టి ఉన్నారని ఇటువంటి గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు తెలియజేశారు. అక్రమంగా చేపట్టిన రొయ్యల గుంటలను అదుపు చేయకపోతే కుటుంబ సభ్యులతో కలిసి పురుగుమందు తాగి ఆత్మహత్య పాల్పడతామని హెచ్చరించారు.ఈ మేరకు పురుగుల మందు డబ్బాను మీడియాకు చూపించారు.

## దేవాలయాల కంటే పవిత్రమైనవి విద్యాలయాలు

**విద్యతోనే సమాజ పురోగతి సాధ్యం.**

**కుయ్యేరు హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మంత్రి తండ్రి సత్యం, మాజి మంత్రి చిక్కాల.**

ప్రజాభూమి,కాజులూరు.



చదువును బోధించే విద్యాలయాలు దేవాలయాల కంటే అతి పవిత్రమైనవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావులు



పేర్కొన్నారు. కాజులూరు మండలం కుయ్యేరు హైస్కూల్ లో బుధవారం జరిగిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను మించిన సంపద మరొకటి లేదని, విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధ్యమని అన్నారు. హైస్కూల్ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఉపాధ్యాయులు, దాతలు, గ్రామస్తులు హైస్కూల్ పురోభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారని ప్రశంసించారు. హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, విద్యార్థులు క్రమశిక్షణతో బంగారు భవితకు బాటలు వేసుకుని ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. హైస్కూల్ అభివృద్ధిలో గత పాలకులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, అధ్యాపకులు, గ్రామస్తుల కృషి వర్ణించలేనిదన్నారు.

హైస్కూల్ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన వీర రాఘవయ్య, కరణం, మాగాపు రాంబాబు, ప్రసాద్ రావుల కృషి స్ఫూర్తిదాయకం అన్నారు. అలాగే స్కూలు నిర్మాణం నుంచి ఈరోజు వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని హైస్కూల్ అభివృద్ధికి పాటుపడిన కుయ్యేరు మనసబు, స్థానిక ఉపాధ్యాయులు సాయి, సుబ్రహ్మణ్యం, రామస్వామి త్రిమూర్తులు, శ్రీరామచంద్ర బాబాయిలు, మూర్తి, సత్తిరాజు గంగాధర్, అలాగే మిగిలిన ఉపాధ్యాయులకు గ్రామస్తులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యను ప్రోత్సహించడానికి మంత్రి సుభాష్ తో పాటు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. 24, 25 తేదీల్లో రెండు రోజులపాటు ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు డాక్టర్ బాబు, ఉంగరాల వెంకటేశ్వరరావు, హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలి

### స్పోర్ట్స్ బోర్డ్ మీటింగ్ లో వీసీ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

ఉమ్మడి గోదావరి జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వేదిక కావాలని, క్రీడాకారులకు అవసరమైన వనరులు, వసతులు సమకూర్చి వారిలోని ప్రతిభను ప్రోత్సహించాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. బుధవారం యూనివర్సిటీ ఈసీ హాల్ లో యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి స్పోర్ట్స్ బోర్డ్ చైర్మన్, వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డ్ రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి మరియు వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుండి స్పోర్ట్స్ బోర్డ్ మెంబర్స్ హాజరయ్యారు. నన్నయ యూనివర్సిటీ పరిధిలోని క్రీడా పోటీలు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను డామూర్తి తెలియజేశారు. తరువాత యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యక్రమాలు, పనితీరు మరియు వివిధ క్రీడా పోటీల నిర్వహణ వంటి అంశాలపై బోర్డ్ మెంబర్స్ తమ అభిప్రాయాలను, సూచనలను తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బెస్ట్ ఫిజిక్ ఛాంపియన్షిప్ ను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నామని, దీనిలో అందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలోని అనుబంధ కళాశాలల పరిధిలో ప్రతిభవంతులైన క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించాలన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభకు నన్నయ విశ్వవిద్యాలయం వేదిక కావాలన్నారు. అన్ని కళాశాలల్లో ఫిజికల్ డైరెక్టర్లు ఉండాలని, విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. అకడమిక్ కరిక్యులమ్ కు ఇబ్బంది లేకుండా క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఆయా క్రీడాపోటీల నిర్వహణకు అవసరమైన ప్రోత్సాహాన్ని, సహకారాన్ని విశ్వవిద్యాలయం అందిస్తుందని తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయం క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తుందని దానిని సద్వినియోగం చేసుకొని యువతను క్రీడల్లో రాణించే విధంగా పీడీలు ప్రయత్నించాలన్నారు. సమష్టి కృషితో గోదావరి జిల్లాల్లో క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. తరువాత సుమారు 48 రకాల మెన్ అండ్ ఉమెన్ క్రీడా పోటీలు ఏ ఏ కళాశాలల్లో నిర్వహించాలనే అంశంపై మీటింగ్ లో చర్చించి నిర్ధారించారు. కేటాయించిన ఆయా క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని, ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్, పీడీ లు క్రీడా పోటీలు నిర్వహించిన వెంటనే బిల్లులు సమర్పించాలని రిజిస్ట్రార్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ అసిస్టెంట్ సెక్రటరీ ఎం.వి.ఎస్.ఎస్.ఎన్.మూర్తి, కోఆర్డినేటర్ పి.విజయనిర్మల, కె.సుబ్బారావు, పి.ఉమమహేశ్వరిదేవి, సి.ఇ. ఎస్. లింగారెడ్డి, ఆంధ్ర యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ సైన్స్ ఎన్ విజయమోహన్, పద్మావతి మహిళా యూనివర్సిటీ బి.ఓ.ఎస్ చైర్మన్ జి.సరాహ సరోజిని, సాప్ డైరెక్టర్ పి రవీంద్రనాథ్, ఫిజికల్ డైరెక్టర్స్ వి. రమణ, అనంతలక్ష్మీ, సత్యనారాయణ, పి.ఎం.సెలీనా రోస్, జి.వి.పవన్ కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.




## గత ప్రభుత్వంలో తప్పిదాలు కూటమి ప్రభుత్వంపై నెట్టవద్దు

**గొల్లపాలెం- కుయ్యేరు రహదారిపై కూటమి నేతలు హెచ్చరిక.**

**ప్రజలకు జవాబుదారీగా కూటమి ప్రభుత్వం.**

**రహదారి నిర్మాణానికి ఆలస్యం నిధులు విడుదల కాకపోవడమే.**

ప్రజాభూమి ,కాజులూరు.

ప్రజలకు జవాబుదారీగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వంపై మోపి ప్రజల్లో మన్ననలు పొందడానికి ప్రయత్నిస్తే చూస్తూ సహించబోమని కాజులూరు మండలానికి చెందిన పలువురు కూటమి నేతలు పలువురు హెచ్చరించారు. ఈ మేరకు మండల కేంద్రమైన కాజులూరులో ఉమ్మడి పార్టీ కార్యాలయం నందు గొల్లపాలెం -కుయ్యేరు రహదారి పనులు నిలిచిపోవడంపై స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తుందని ఇక్కడ రహదారికి 13 సంవత్సరాలు క్రితమే నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేసి అంచెంచలుగా గత పాలకులు కాలయాపన చేశారని పేర్కొన్నారు. ఈ రహదారి విషయంలో సుమారు 14 కోట్ల రూపాయలు బిల్లులు రాకపోవడంతో రహదారి పనులు కాంట్రాక్టు చేయటానికి ముందుకు రావటం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే మంత్రి సుభాష్ ఈ రహదారి విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు త్వరగా వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. న్యూ డెవలప్మెంట్ బ్యాంకు సహాయంతో విడుదల కావలసిన నిధులు కాబట్టి ఆలస్యం అవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే 2025 -26 ఆర్థిక సంవత్సరానికి ఈ నిధులు



వచ్చేలా మంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వంపై వేసి ప్రజల్లో మన్ననలు పొందటానికి ప్రయత్నం చేస్తున్నారని, గతంలో అభివృద్ధిని మరిచి సంక్షేమపై దృష్టి పెట్టిన నాటి పాలకులు మొత్తం భక్షించి రహదారులకు వచ్చే బిల్లులు సైతం కాంట్రాక్టులకు ఇవ్వకుండా వేరే పథకాలు మళ్లించిన సంఘటనలు లేవా అని ధ్వజమెత్తారు. కాజులూరు ప్రజలు సంఘటతంగా ఉంటారని వారి మధ్యలో విష బీజాలు జల్లే ప్రయత్నం మానుకోవాలనివీరబాబు సూచించారు. కూటమి ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయాడానికి ప్రయత్నాలు చేస్తే మీ పప్పులు ఉడకవని , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సంయుక్త కృషితో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధి ని శంకించడానికి అర్హత లేదని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ దృష్టిలో పెట్టుకుని నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధికి మరింత కృషి చేస్తున్నారని అదేవిధంగా గ్రామీణ అభివృద్ధి శాఖలో మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇప్పటికే గ్రామాల్లో సిసి



రోడ్లు నిర్మాణం చేపట్టి అభివృద్ధికి శ్రీకారం చుట్టారని అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే అభివృద్ధి సంక్షేమమేనని వాటికి కట్టుబడి ఉందని అందుకనే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పుదాల కారణంగా రహదారి పనులు కుఆటంకం జరుగుతుందని ఈరహదారి పనిపై మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారని, ఇటీవల కాలంలో ఈరహదారిపై కొన్ని దుష్టశక్తులు విషప్రచారం చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ రహదారి విషయంలో ప్రజలయితే ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ అభివృద్ధి విషయంలో ముందుంటుందని బిల్లులు లేట్ అయిన కారణంగానే రహదారి పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు .ఈవిషయాన్ని మంత్రి సుభాష్ ప్రజలకు తెలిసేలా సమావేశం ఏర్పాటు చేసి చెప్పమన్నట్లు డాక్టర్ బాబు ఈసందర్భంగా పేర్కొన్నారు. కూటమి నాయకులు దేగల సతీష్ వనుం వీరబ్రహ్మం, దడాల నాగార్జున, తదితరులు రహదారిపై మాట్లాడారు కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు బోండా వెంకన్న, ఆర్యటన సొసైటీ అధ్యక్షులు కోట తాత అబ్బాయి,యాళ్ల రవి, వెంకట్రావు, అప్పారావు, పలువురు కోటమనేతులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీని స్వసక్తితో బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యం

ప్రజాభూమి రామచంద్రపురం.





స్త్రీని స్వశక్తితో బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా స్వస్థనారి స్వస్తిక్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని 11వ వార్డు కౌన్సిలర్ కేతా సుజాత అన్నారు. బుధ వారం బ్రాడీపేట 5 ఐదవ సచివాలయం యూపీ హెచ్సీ నందు స్వస్తి నారి స్వస్తిక్ పరివార అభియాన్ వైద్య పోషకాహార శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం లో డాక్టర్ సుధీర్ వైద్య బృందం మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వ హించి ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ మహిళలకు అందుబాటులో ఉన్న సమయాన్ని తగు రీతిలో ప్రాధాన్యతా క్రమంలో గడపడం, దిన చర్యలో శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వడం, టెక్నాలజీ వాడుతూ తేలికగా పని చేయడం అలవర్చుకోవాలన్నారు, నుసాధ్యం అయ్యే లక్ష్యాలను నిర్ణయించు కోవడం, విశ్రాంతికి తగు నమయం కేటాయించడం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వడం లాంటివి విధిగా చేపట్టా లన్నారు. వైద్యులు డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ మహి ళలు తమ పని ఒత్తిడిలో తగు పోషకాహారాన్ని తీసుకోవడంలో విఫలం అవుతూ ఉంటారన్నారు. అందరూ తిన్న తర్వాత మిగిలిన దానిని తిని తమ అనారోగ్యాలను కొని తెచ్చుకుంటారన్నారు. సమతుల్య పోషకాహారం తీసుకోవడం, పోషకాహార లోపాలను గమనించి అహార అలవాట్లు మార్చు కోవడం, ప్రతి రోజు తగు నీటిని తాగడం, బరువును అదుపులో ఉంచుకోవడం, పోషకాహారాన్ని మాత్రమే తినడం ఫాస్ట్ ఫుడ్ వాడ కాన్ని తగ్గించడం, శరీర స్వభావాన్ని బట్టి ఆహారం ఎంపిక చేసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటూ మహిళలు తమ ఆరోగ్యా లను కాపాడుకోవాలన్నారు మానసిక వికాసానికి అవ సరమైన వ్యాయామా లు, ఒత్తిడి నియంత్రణ, మానసిక స్పష్టత, నిద్రలేమి నమన్యను దూరం చేయ డం, అశావహ సామాజిక నంబంధాలను నెలకొల్పా లన్నారు, నిలకడను పెంచు కోవడం, వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం, ఆత్మ గౌరవా న్ని కాపాడుతుంటే ముందుకు సాగడం లాంటివి కొన సాగించాల న్నారు. మహిళలు తమ జీవనశైలిని తగు రీతిలో మార్చుకుంటూ, పోషకా హారం తీసుకుంటూ, కుటుంబ శ్రేయస్సుతో పాటు తమ ఆరోగ్యం పరిరక్షించు కుంటూ ఇతరులకు మార్గ దర్శకులుగా నిలుస్తూ, ఆదర్శ మహిళగా దూసు కుపోతూ, సామాజిక చైతన్యాన్ని కలుగజేస్తూ, వృత్తిలో రాణిస్తూ ముం దుకు సాగడానికి ప్రతిన బూనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ వైద్య సిబ్బంది మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం - రైతు భవిష్యత్తుకు సుస్థిర మార్గం

- రసాయన రహిత ఆహారంతో ఆరోగ్యకర సమాజ నిర్మాణం
- ప్రకృతి వ్యవసాయ దిశలో రైతులు చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ పథకం ద్వారా రైతులు పర్యావరణ హితమైన వ్యవసాయ విధానాలను అవలంబిస్తున్నారనీ, ఆ దిశలో కృషి చేస్తున్న రైతుల నుంచి ప్రేరణ పొందాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. బుధవారం అనపర్తి మండలం సావరం గ్రామాన్ని సందర్శించి, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుతో ముఖాముఖి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఉరుకులు పెరిగి, పంటల నాణ్యత మెరుగుపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విధానంలో ప్రధానంగా సింథటిక్ ఎరువులు, పురుగుమందులు వాడకపోవడం వలన మంచి డిమాండ్ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు వివరాలు తెలియ చేస్తూ, స్థానిక విత్తనాలను ఉపయోగించడం, జీవామృతం, నీమాస్త్రం వంటి సహజ పదార్థాలను ఉపయోగించడం, కవర్ క్రాప్స్ వేసి వాటిని మళ్లీ నేలలో కలపడం, మల్చింగ్ వంటి పద్ధతులు అవలంబించడం జరుగుతుందని తెలియ చేశారు.రైతులు సామూహిక ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అనుసరిస్తూ, దశలవారీగా అమలు చేస్తున్నట్లు వివరించారు. విత్తనాలను రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రతి ఎకరానికి 10 కిలోల చొప్పున కొనుగోలు చేస్తూ, పంటల ఉత్పత్తిలో రసాయనాలపై ఆధారపడకుండా, సహజమైన పద్ధతుల్లో ముందుకు సాగుతున్నారు. ప్రకృతి వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, నేడు సహజ సిద్ధమైన పంటలకు పెరుగుతున్న డిమాండ్ తీర్చడమే అని తెలిపారు.


రైతు రాజగిరి శ్రీనివాస్ తన అనుభవాన్ని పంచుకుంటూ ఒకే రకమైన పంటను పదేపదే కాకుండా, వేర్వేరు పంటలను మార్చి పంట పండించడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడు తుందన్నారు. రైతు సేవా కేంద్రాలు ద్వారా అందచేసిన విత్తనాలు ఒక ఎకరా లో 10 కేజీలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆ విధంగా పది ఎకరాల్లో 30 రకాల నవధాన్యాలు వెదజల్లి ప్రకృతి వ్యవసాయాన్నీ చేయడం జరిగిందనీ తెలిపారు. పంట సాగులో వర్షపు కాలానికి ముందు ఎండ నేలలో విత్తనాలను చల్లడం వల్ల, వర్షం పడిన వెంటనే అవి మొలకెత్తి సాగుకు తోడ్పడతా యన్నారు. ఇలా సహజ పద్ధతులు నేలలో తేమ నిలుపుతూ ఉత్పాదకతను పెంచుతామనీ వివరించారు.

ప్రకృతి వ్యవసాయం వలన ఖర్చులు తగ్గాయనీ , పంట నాణ్యత బాగా పెరిగిందన్నారు. నేల బలం పెరగడం వల్ల రెండో సీజన్ పంట కూడా సులభంగా వస్తోందన్నారు. మార్కెట్లో సహజ పద్ధతుల్లో పండించిన ధాన్యం, కూరగాయలకు మంచి ధర లభిస్తోందనీ, ఇది మా కుటుంబానికి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తోందని వివరించారు.ఈ సందర్భంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, గ్రామ సర్పంచ్ వారా కుమారి,

ఏపీ సిఎమ్ఎఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు, రైతులు కె.సత్యనారాయణ (చిట్టిబాబు), కె .విశ్వనాధ రెడ్డి , ఎం వివి రాఘవ రెడ్డి , ఆర్. శ్రీనివాస్, సొసైటీ సభ్యులు, డీపీఎంలు, జిల్లా ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్తలు పలువురు రైతులు పాల్గొన్నారు.

## వంతెన కు అప్రోచ్ నిర్మాణం చేపట్టాలి

ప్రజా భూమి కాట్రేనికోన



మండల పరిధిలో పల్లంకుర్రు గ్రామ పంచాయతీ శివారు తీర ప్రాంతమైన పొర గ్రామంలో వంతెన నిర్మించగా ఇరువైపుల అప్రోచ్ ఆధునీకరణ చేయకపోవడంతో పలువురు భక్తులు,గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు,పొర గ్రామంలో ప్రాదమిక పాఠశాల వెనుక భాగంలో నూతనంగా నిర్మించిన వంతెన సకాలంలో ఇరు వైపుల అప్రోచ్ పనులు ఆధునీకరణ చేయకపోవడంతో బాటసార్లు ఇబ్బంది పడుతున్నారు,ఈ వంతెన మీదుగా పోర గ్రామ దేవత దన కాసులమ్మ ఆలయం ఉప్పుటేరు సమీపంలో ఉంది,అమ్మవారి జాతర సందర్భంగా సమీప ప్రాంతాలకు సుమారు 25 వేలు వరకు వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వస్తారన్నారు,వచ్చే నెల 5 తేదీన జరిగే జాతర మహోత్సవానికి వంతెన ఇరు వైపుల అప్రోచ్ ఆధునీకరణ చెయ్యాలని భక్తులు డిమాండ్ చేశారు,ప్రజా ప్రతినిధులు, అదికారులు చొరవతో వంతెన ప్రదేశాని,పరిశీలించి, అమ్మవారి గుడి దగ్గర,వంతెన తగిన ఏర్పాట్లు చెయ్యాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు

## మంత్రి నిమ్మల కుమార్తె వివాహానికి హాజరైన పలువురు సర్పంచులు



ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి

రాష్ట్ర జల వనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వివాహ వేడుకకు సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు, రెడ్డిపల్లి సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్, కాశిన బాబి, సూరజ్, శ్రీ వెంకటేశ్వర కళాశాల కరస్పాండెంట్ నరసింహారావు,కె. మనోహర్ ,దిలీప్ తదితరులు శ్రీజ పవన్ కుమార్ వివాహ వేడుకలో పాల్గొన్నారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ సి.ఎమ్ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని కలిసిన వమ్మి. రఘురామ్

ప్రజాభూమి.ప్రతినిధి.జగ్గంపేట.

మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డిని ఈరోజు రాష్ట్ర కార్యదర్శి, ప్రత్తిపాడు, కాకినాడ రూరల్ నియోజకవర్గాల పరిశీల కులు ఒమ్మి రఘురాం ఈరోజు పార్టీ కేంద్ర కార్యక్రమంలో కృత జ్ఞతా పూర్వకంగా కలిసి తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతల్ని శక్తి వంచన లేక నెరవేరుస్తానని తెలియజేసారు. కాకినాడ జిల్లాలో పార్టీ పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి కి వివరించారు. పార్టీ కమిటీలు అను బంధ విభాగాల కమిటీలు బూత్ కమిటీల నియామకాలు త్వరిత గతిన పూర్తి చేసేలా నియోజకవర్గ సమన్వయకర్తలతో సమన్వ యం చేసుకొని నిర్మించాలని జగన్ మోహన్ రెడ్డి సూచించారు.




Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo APTEL/25/A2316,,. Cell : 9502116677